contact 9849875574

నేటి యువతరం

తెలుగు దినపత్రిక
NETIYUVATARAM

నిజం నిప్పక్షపాతం.. ప్రజల పక్షపాతం

సంపుటి : 01 సంచిక : 116 ఎడిటర్ : సూరప్పరెడ్డి శ్రీరామమూర్తి 16 అక్టోబర్ 2026 పేజీలు : 08 వెల : రూ. 2/-

Published From dr.b.r AM.Konaseema, kakinada ,Amaravathi, Chittoor, East godavari, Alluru Paderu, Krishna, Gunturu, Kadapa, Kurnool, Nelloore, , Visakhapatnam, Vizianagaram, West godavari



శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు - కల్పవృక్ష వాహనంపై శ్రీనివాసుడు

వైభవంగా తిరుమలలో శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

కల్పవృక్ష వాహనంపై స్వామివారిని మాడవీధుల్లో ఊరేగింపు

తిరుపతి



సరస్ మేళా..

ప్రతి ఇంటి నుంచి మహిళా పారిశ్రామికవేత్త రావాలి: సీఎం చంద్రబాబు

విజయవాడలో జాతీయ సరస్ మేళాను ప్రారంభించిన రాష్ట్రపతి, సీఎం

మహిళాశక్తికి రాష్ట్రపతి ముర్ము స్ఫూర్తిదాయకమన్న చంద్రబాబు

గ్రామీణ ఉత్పత్తులకు జాతీయ గుర్తింపు తేవడమే మేళా ఉద్దేశం

డ్వాక్రా సంఘాలను పారిశ్రామికవేత్తలుగా మార్చడమే లక్ష్యమని వెల్లడి

త్వరలో డ్వాక్రా సంఘాల టర్నోవర్ రూ.10 లక్షల కోట్లు కావాలన్న సీఎం

విజయవాడ



స్థానిక సంస్థల ఎన్నికలపై జనసేన కమిటీలతో పవన్ కళ్యాణ్ కీలక సమావేశం

మంగళగిరి





స్థానిక ఎన్నికల్లోనూ కలిసే బరిలోకి.. టీడీపీ-జనసేన మధ్య సీట్ల సర్దుబాటు పూర్తి

స్థానిక ఎన్నికలపై టీడీపీ-జనసేన చర్చలు సఫలం

2024 తరహాలోనే కలిసే పోటీకి నిర్ణయం

రెండు రోజుల్లో ఉమ్మడి అభ్యర్థుల జాబితా విడుదల చేస్తామన్న నేతలు

2029 ఎన్నికల్లోనూ పొత్తు కొనసాగుతుందని స్పష్టం

అమరావతి



పోలవరంలో విదేశీ నిపుణుల బృందం - 1.5 కి.మీ నడిచి వెళ్లి పనుల పరిశీలన

పోలవరం ప్రాజెక్టులో కీలకమైన ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ డ్యామ్ నిర్మాణ పనులను అంతర్జాతీయ నిపుణుల బృందంపరిశీలన



మహిళల ఆదాయార్జన దేశ ఆర్థిక సమృద్ధికి దోహదపడుతుంది

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

విజయవాడలో జాతీయ సరస్ మేళా కార్యక్రమాన్నిప్రారంభించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

విజయవాడ

దేశంలో స్వయం సహాయ సంఘాలు ఏర్పాటు చేసిన తర్వాత మహిళల



జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక నామినేషన్ కేంద్రాలు: వైసీపీ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు

జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని వైసీపీ అభ్యర్థన

నామినేషన్ల ప్రక్రియ స్వేచ్ఛగా జరగాలంటున్న పిటిషనర్

కేవలం అనుమానాలతో ఆదేశాలివ్వలేమన్న ఈసీ, ప్రభుత్వం

ఇతర రెండు పిటిషన్లపై విచారణ నేటికి వాయిదా

అమరావతి

స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ల ప్రక్రియ స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేలా ఆదేశించాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దాఖలు



సీఎం రేవంత్ ఆదేశాల అమలు.. విద్యుత్ శాఖలో ఉన్నతాధికారి సస్పెన్షన్

యాదాద్రి థర్మల్ ప్లాంట్ చీఫ్ ఇంజినీర్ బి.సురేశ్ సస్పెన్షన్

విధుల్లో నిర్లక్ష్యమే చర్యలకు కారణమని బీజీ జెన్‌కో ఉత్తర్వులు

విద్యుదుత్పత్తి పెంపు పనుల్లో పర్యవేక్షణ లోపాలున్నట్లు ఆరోపణ

విద్యుత్ కోతలపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి

ఉన్నతాధికారులపైనా చర్యలు తప్పవని సీఎం హెచ్చరిక

తెలంగాణ

తెలంగాణలో విద్యుత్ కోతలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసిన గంటల వ్యవధిలోనే ప్రభుత్వం చర్యలకు దిగింది. విధుల్లో నిర్లక్ష్యంగా



సరస్ మేళా..

విజయవాడలోని పున్నమి ఘాట్‌లో 'జాతీయ సరస్ మేళా' వైభవంగా ప్రారంభమైంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసి ఈ మేళాను లాంఛనంగా ప్రారంభించారు. దేశవ్యాప్తంగా గ్రామీణ మహిళల నైపుణ్యానికి, వారి ఉత్పత్తులకు వేదికగా నిలిచే ఈ కార్యక్రమానికి కనకదుర్గమ్మ సన్నిధి, కృష్ణమ్మ తీరం వేదిక కావడం విశేషం.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల వేళ విజయవాడలో ఈ మేళా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఢిల్లీ తర్వాత తొలిసారిగా ఇక్కడ ఏర్పాటు చేసేందుకు అంగీకరించిన రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపారు. పేద కుటుంబంలో పుట్టి, ఎన్నో కష్టాలను ఎదుర్కొని రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన ద్రౌపది ముర్ము జీవితం మహిళలందరికీ ఆదర్శమని కొనియాడారు. మహిళలు సంకల్పిస్తే ఎంతటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించగలరని ముర్ము నిరూపించారని ప్రశంసించారు.

మహిళా శక్తిని చాటేందుకే విజయవాడలో ఈ మేళాను ఏర్పాటు చేశామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన 650 స్టాళ్లు మహిళల నైపుణ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామీణ ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం, కొత్త వ్యాపార అవకాశాలు సృష్టించడం ఈ మేళా ప్రధాన ఉద్దేశమని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ ఉత్పత్తులు జాతీయ ఉత్పత్తులుగా మారాలని ఆకాంక్షించారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తాను ప్రారంభించిన డ్వాక్రా ఉద్యమం నేడు దేశవ్యాప్తంగా ఒక చరిత్ర సృష్టిస్తోందని చంద్రబాబు గుర్తుచేశారు. ప్రస్తుతం డ్వాక్రా సంఘాలు రూ.69 లక్షల కోట్ల రుణాలు తీసుకుంటూ, లక్ష కోట్ల టర్నోవర్‌తో నడుస్తున్నాయని, త్వరలోనే ఇది రూ.10 లక్షల కోట్ల టర్నోవర్‌కు చేరుకోవాలని ఆకాంక్షించారు. స్వయం సహాయక సంఘాలను పారిశ్రామికవేత్తలుగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు.

త్వరలోనే పది లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా చూడబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆరు కోట్ల మందిని వ్యాపారవేత్తలుగా మార్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని, ఆయన స్ఫూర్తి ప్రశంసనీయమని తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఒక మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నదే తమ ఆశయమని సీఎం స్పష్టం చేశారు.

శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు - కల్పవృక్ష వాహనంపై శ్రీనివాసుడు

"వేంకటాద్రి సమం స్థానం బ్రహ్మాండే నాస్తికించన వేంకటేశ సమోదేవో నభూతో న భవిష్యతి" కలియుగంలో వేంకటాద్రిని మించిన పుణ్యధామం బ్రహ్మాండంలోనే లేదు. ఆపదలో ఉండి హరీ అని పిలవగానే కష్టాలను తొలగించే శ్రీనివాసుడిని మించిన దైవం ఇలలో లేదు. ఇకపై రాదని ప్రశస్తి. కలియుగాధిపతిగా శేషాచల నివాసిగా ఏడుకొండల వెంకన్నగా పూజలందుకుంటున్న తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి.

కల్పవృక్ష వాహనంపై శ్రీనివాసుడు: ఈ సందర్భంగా ఏడుకొండలవాడు వివిధ వాహనాలపై తిరుమాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేస్తున్నారు. ఇందులో భాగంగా నాలుగో రోజైన గురువారం కల్పవృక్ష వాహనంపై స్వామివారిని మాడవీధుల్లో ఊరేగించారు. బకాసుర వధ అలంకారంలో భక్తులకు స్వామి, అమ్మవార్లు దర్శనమిచ్చారు. ముందుగా గజాలు, అశ్వాలు నడుస్తుండగా, భక్తుల కోలాటాలు, మంగళవాయిద్యాలు, వివిధ కళాబృందాల ప్రదర్శనల మధ్యన వాహనసేవ కనులపండువగా సాగింది. గోవిందనామస్మరణతో తిరుమల మాడ వీధులు మార్మోగాయి. ఈ వాహన సేవలో టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో, అధికారులు పాల్గొన్నారు.

ఇవాళ రాత్రి 7 గంటలకు స్వామివారికి సర్వభూపాల వాహనసేవ నిర్వహించనున్నారు. శుక్రవారం సాయంత్రం 6:30 గంటలకు నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన శ్రీవారి గరుడ వాహన సేవ జరగనుంది. గరుడ వాహన సేవను వీక్షించేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలి వస్తారన్న అంచనాతో టీటీడీ అధికారులు విస్తృతస్థాయిలో ఏర్పాట్లు చేసింది. మరోవైపు ఇవాళ రాత్రి 9 గంటల నుంచి శనివారం ఉదయం 6 గంటల వరకు ద్విచక్ర వాహనాలకు అనుమతి రద్దు చేస్తున్నట్లు టీటీడీ వెల్లడించింది.

సర్వదర్శనానికి 8 గంటల సమయం: తిరుమలలో టోకెన్లు లేని భక్తులకు సర్వదర్శనానికి 8 గంటల సమయం పడుతోంది. శ్రీవారి సర్వదర్శనానికి 27 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. నిన్న తిరుమల శ్రీవారిని 84,289 మంది భక్తులు దర్శించుకోగా, శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.33 కోట్లు వచ్చింది. నిన్న స్వామివారికి 31,474 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.

స్థానిక సంస్థల ఎన్నికలపై జనసేన కమిటీలతో పవన్ కళ్యాణ్ కీలక సమావేశం

రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహాలు, విధివిధానాలపై జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు గురువారం ప్రత్యేక దృష్టి సారించారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిమిత్తం ప్రత్యేకంగా నియమించిన వివిధ కమిటీల సభ్యులతో ఆయన సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో ఎన్నికల నిర్వహణ, అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ, క్షేత్రస్థాయిలో పార్టీ యంత్రాంగం అనుసరించాల్సిన కార్యాచరణ, కూటమి భాగస్వామ్య పక్షాలతో సమన్వయం తదితర కీలక అంశాలపై పవన్ కళ్యాణ్ గారు కమిటీ సభ్యులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, పారదర్శకత మరియు ప్రజాదరణ కలిగిన నాయకులకు స్థానిక పోరులో ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ ముఖ్య నేతలు, ఎన్నికల కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లోనూ కలిసే బరిలోకి.. టీడీపీ-జనసేన మధ్య సీట్ల సర్దుబాటు పూర్తి

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీలు కలిసి పోటీ చేయనున్నాయి. ఇరు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు చర్చలు విజయవంతంగా ముగిసినట్లు జనసేన నేతలు బొలిశెట్టి శ్రీనివాస్, వంశీకృష్ణ యాదవ్, చిల్లపల్లి శ్రీనివాస్ వెల్లడించారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో బుధవారం రాత్రి జనసేన విప్ పి. హరిప్రసాద్, మరో నేత పెండెం దొరబాబుతో కలిసి వారు మీడియాతో మాట్లాడారు. కూటమిలో ఎలాంటి విభేదాలు లేవని, 2024 అసెంబ్లీ ఎన్నికల స్ఫూర్తితోనే బరిలోకి దిగుతామని వారు స్పష్టం చేశారు.

కేవలం గెలుపు అవకాశాలనే ప్రామాణికంగా తీసుకుని సీట్ల కేటాయింపు జరిగిందని వారు తెలిపారు. సీట్ల సంఖ్య కంటే విజయమే తమకు ముఖ్యమని పేర్కొన్నారు. మరో రెండు రోజుల్లో ఏ పార్టీ ఎక్కడెక్కడ పోటీ చేస్తుందనే వివరాలతో పాటు, ఉమ్మడి అభ్యర్థుల జాబితాను కూడా విడుదల చేస్తామని వెల్లడించారు. ఇరు పార్టీల కార్యకర్తల మనోభావాలు దెబ్బతినకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

2024 ఎన్నికల్లో ప్రజలు కూటమిని విశ్వసించి ఓటేశారని, ఆ తీర్పును తాము గౌరవిస్తామని నేతలు పేర్కొన్నారు. కూటమిలో విభేదాలు ఉన్నాయంటూ సాగుతున్న ప్రచారానికి తావు ఇవ్వకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఇదే పొత్తు 2029 ఎన్నికల్లోనూ కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.

జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆలోచనలకు అనుగుణంగానే సీట్ల సర్దుబాటు జరిగిందని నేతలు వివరించారు.

పోలవరంలో విదేశీ నిపుణుల బృందం -

పోలవరం

పోలవరం ప్రాజెక్టులో కీలకమైన ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ డ్యామ్ నిర్మాణ పనులను అంతర్జాతీయ నిపుణుల బృందం పరిశీలించింది. ఈసీఆర్ఎఫ్ డ్యామ్‌లోని గ్యాప్-1, గ్యాప్-2 లో జరుగుతున్న పనులను పరిశీలించిన నిపుణులు జీ హిల్ వ్యూ పాయింట్ నుంచి ప్రాజెక్టు నిర్మాణ పనులను వీక్షించారు. నిర్మాణాల పురోగతిని రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు, కేంద్ర జల శక్తి శాఖ, పోలవరం ప్రాజెక్టు అథారిటీ అధికారులు నిర్మాణ సంస్థ ప్రతినిధులు వారికి వివరించారు. ప్రాజెక్టును ఈ బృందం సందర్శించడం ఇది ఎనిమిదోసారి.

పర్యటనలో సూచనలు, సలహాలు :

అంతర్జాతీయ నిపుణులు, కేంద్ర జలశక్తి శాఖకు చెందిన వివిధ విభాగాల అధికారులు పోలవరం ప్రాజెక్టులో పర్యటించారు. ఏడుసార్లు ప్రాజెక్టును సందర్శించిన విదేశీ నిపుణుల బృందం మరో విడత కీలకమైన ఎర్త్ కం ర్యాక్ ఫిల్ డ్యామ్ పనుల ప్రగతిని పరిశీలించారు. పోలవరం ప్రాజెక్ట్ ఆథారిటీ సీఈఓ సంజీవ్ వోహ్రా అధ్యక్షతన తొలుత సమీక్ష సమావేశం నిర్వహించారు. గత పర్యటనలో చేసిన సూచనలు, సలహాల మేరకు చేపట్టిన చర్యలు, ఇప్పటివరకు జరిగిన పనుల పురోగతిని అధికారులు వారికి వివరించారు.

నడిచి వెళ్లి పనుల పరిశీలన:

అంతర్జాతీయ నిపుణులు రిచర్డ్ డొనెల్లీ, గ్లాన్‌ఫ్రాంకో డి సిక్కో, సీన్ హించ్‌బెర్గర్, డేవిడ్ పాల్ పోలవరం ప్రాజెక్టు సందర్శించారు. ఛాయాచిత్రాల ద్వారా పనుల ప్రగతిని అధికారులు వివరించారు. పోలవరం ప్రాజెక్టు సందర్శనలో కొద్దిసేపు వర్షం కురిసింది. దీంతో ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ డ్యామ్ గ్యాప్ 1, గ్యాప్ -2 నిర్మాణ పనుల్ని 1.5 కి.మీ మేర నడుచుకుంటూ వెళ్లి పనులను పరిశీలించారు. ప్రధానంగా నాణ్యత పనులు ప్రగతిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.

ఈ నెల 17 వరకు పర్యటన :

కేంద్ర జలసంఘం డిజైన్స్ విభాగం చీఫ్ ఇంజినీర్ సరబ్జిత్ సింగ్ బక్షి సహా కేంద్ర జలశక్తి శాఖ, కేంద్ర జలవనరుల సంఘం, సి.ఎస్.యుఎం.ఆర్.ఎస్ , వ్యాప్కోస్ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర జలవనరుల శాఖ సలహాదారు ఎం. వెంకటేశ్వర రావు, ఈఎన్సీ నరసింహమూర్తి, ఎస్ ఈ రామచంద్రరావు, నిర్మాణ సంస్థ ఎంఈఐఎల్ జనరల్ మేనేజర్ గంగాధర్ సహా అధికారులు పాల్గొన్నారు. పోలవరం ప్రాజెక్ట్‌లో ఈ నెల 17 వరకు విదేశీ నిపుణుల బృందం పర్యటన కొనసాగనుంది.

మహిళల ఆదాయార్జన దేశ ఆర్థిక సమృద్ధికి దోహదపడుతుంది రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

జీవితాల్లో గణనీయమైన మార్పు వచ్చిందని ఆర్థికంగా, పారిశ్రామికంగా ఎంతో ప్రగతి సాధించారని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అభిప్రాయపడ్డారు. ప్రధాన మంత్రి లక్ పతీ దీదీ ఆకాంక్షను నెరవేర్చే దిశగానే కాకుండా కరోడ్ పతీదీదీగా మారేందుకు మహిళలు కృషి చేయాలని ఆకాక్షించారు. 2047 నాటికి దేశ అర్థిక అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. విజయవాడలో ఏర్పాటు చేసిన జాతీయ సరస్ మేళా 2026ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించి ప్రసంగించారు. దేశవ్యాప్తంగా చీఎ+ మహిళలు పాల్గొంటున్న సరస్ మేళా విజయవాడలో ఏర్పాటు చేసినందుకు కేంద్ర వ్యవసాయ గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబును రాష్ట్రపతి ప్రత్యేకంగా అభినందించారు.

విజయవాడ పున్నమి ఘాట్ వద్ద నిర్వహిస్తున్న జాతీయ సరస్ మేళా 2026 ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దిల్లీ వెలుపల జాతీయ సరస్ మేళాను విజయవాడలో తొలిసారి ఏర్పాటు చేశారు. గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, కమలేశ్ పాశ్వాన్, రాష్ట్ర మంత్రులు అనిత, కొండపల్లి శ్రీనివాస్, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి రోహిత్ కన్సల్, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని తదితరులతో కలిసి రాష్ట్రపతి ప్రారంభించారు.

చేనేత స్టాల్‌లో చీర కొనుగోలు చేసిన రాష్ట్రపతి : 30 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 1500 మంది స్వయం సహాయక సంఘాల మహిళా ప్రతినిధులు స్టాళ్లు ఏర్పాటు చేశారు. స్టాళ్లను ముర్ము సందర్శించారు. మహిళలు తయారు చేసిన గ్రామీణ ఉత్పత్తులు, హస్తకళా వస్తువులు, స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న వ్యాపార కార్యకలాపాలను పరిశీలించారు. చేనేత వస్త్రాలు, వివిధ వస్తువుల విశేషాలను అడిగి తెలుసుకున్నారు. చేనేత స్టాల్‌లో చీర కొనుగోలు చేసిన రాష్ట్రపతి డిజిటల్ చెల్లింపు చేశారు. ప్రజా ప్రతినిధులు, లక్ పతీ దీదీలతో కలిసి గ్రూప్ ఫొటో దిగారు.

జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక నామినేషన్ కేంద్రాలు: వైసీపీ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు

చేసిన పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వాదనలు ముగిశాయి. ప్రతి జిల్లా కేంద్రంలో ఎన్నికల అధికారి పర్యవేక్షణలో ప్రత్యేక నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు.

బుధవారం ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ కిరణ్మయి తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించారు.

పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది వీరా రెడ్డి వాదనలు వినిపిస్తూ.. సాధారణ నామినేషన్ కేంద్రాలు సరిపోవని, అభ్యర్థుల భద్రత దృష్ట్యా ప్రతి జిల్లా కేంద్రంలో అదనపు కేంద్రాలు అవసరమని కోర్టుకు విన్నవించారు. ఈ అంశంపై ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘానికి వినతిపత్రం సమర్పించినా ఎలాంటి స్పందన రాలేదని ఆయన ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.

దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ దమ్మాల శ్రీనివాస్, ఎన్నికల సంఘం తరఫున న్యాయవాది అశ్విని కుమార్ వాదనలు వినిపించారు. నామినేషన్ల దాఖలుకు మూడు రోజుల సమయం ఉంటుందని, ఎవరైనా అడ్డుకుంటే ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసే వెసులుబాటు ఉందని తెలిపారు. కేవలం అనుమానాల ప్రాతిపదికన న్యాయస్థానం ఆదేశాలు జారీ చేయలేదని వారు స్పష్టం చేశారు. జిల్లా కేంద్రాల్లో నామినేషన్ కేంద్రాల ఏర్పాటు అనేది ఎన్నికల అధికారి విచక్షణకు లోబడి ఉంటుందని, ప్రస్తుత నిబంధనల్లో దానికి అవకాశం లేదని వివరించారు. ఇప్పటికే నామినేషన్, పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు కోర్టుకు నివేదించారు.

ఇదే సమయంలో, స్థానిక ఎన్నికల్లో కేంద్ర బలగాలను మోహరించాలని, కుల ధ్రువీకరణ, నిరభ్యంతర పత్రాలను సకాలంలో జారీ చేయాలని కోరుతూ వైసీపీ దాఖలు చేసిన మరో రెండు పిటిషన్లపై విచారణను జస్టిస్ వి. సుజాత గురువారానికి వాయిదా వేశారు.

సీఎం రేవంత్ ఆదేశాల అమలు.. విద్యుత్ శాఖలో ఉన్నతాధికారి సస్పెన్షన్

వ్యవహరించారనే ఆరోపణలతో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటీపీఎస్) స్టేజ్-1 చీఫ్ ఇంజినీర్ బి. సురేశ్‌ను సస్పెండ్ చేసింది. టీజీ జెన్‌కో సీఎండీ డాక్టర్ ఎస్.హరీశ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. విద్యుదుత్పత్తి పెంపునకు ప్రాధాన్య పనుల ప్రణాళిక, పర్యవేక్షణ, అమలులో ఆయన తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. శాఖాపరమైన విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ కొనసాగనుంది.

బుధవారం సాయంత్రం ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో విద్యుత్ కోతలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నైనీ, మహానది బొగ్గు బ్లాకుల నుంచి బొగ్గు సరఫరా ఉన్నప్పటికీ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో పూర్తి సామర్థ్యంతో విద్యుదుత్పత్తి ఎందుకు జరగడం లేదని అధికారులను ప్రశ్నించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిత్తల్, టీజీ జెన్‌కో సీఎండీ ఎస్.హరీశ్‌పైనా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.


రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు ఎండిపోకుండా వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు. పంట చేతికొచ్చే వరకు విద్యుత్ కోతలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. రానున్న 20 రోజులు పంటలకు కీలకమని, విద్యుత్ కొరత కారణంగా రైతులు నష్టపోయే పరిస్థితి ఎట్టి పరిస్థితుల్లోనూ రాకూడదని అన్నారు. వ్యవసాయ విద్యుత్ డిమాండ్ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి సరఫరా పెంచాలని అధికారులకు సూచించారు.

రాష్ట్రంలో లోటు వర్షపాతం, ఎల్‌నినో ప్రభావం, విద్యుత్, తాగునీటి సరఫరా పరిస్థితులపైనా సీఎం సమీక్ష నిర్వహించారు. విద్యుత్ సరఫరా మెరుగుపర్చాలని పలుమార్లు ఆదేశించినా పరిస్థితిలో మార్పు రాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే నిర్లక్ష్యాన్ని సహించబోనని, ప్రజలకు తాను జవాబుదారీగా ఉన్నానని స్పష్టం చేశారు.

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో లా (ఎల్.ఎల్.బి) సీటు సాధించిన కారు అరుణ కుమారికి ఘన సన్మానం

విద్యలో రాణిస్తూ ఆదివాసి హక్కులు సాధనకు కృషి చేయాలి: కుంజా శ్రీను

సరం పేట అడ్డతీగల ,15అక్టోబర్ 2026(నేటియువతరం)



తిరుపతిలోని ప్రతిష్ఠాత్మకమైన శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో 2026-29 విద్యా సంవత్సరానికి గాను 3 సంవత్సరాల ఎల్.ఎల్.బీ. కోర్సులో సీటు సాధించిన కారు అరుణ కుమారిని ఆదివాసి సంక్షేమ పరిషత్ – ఆంధ్రప్రదేశ్, పోలవరం జిల్లా ఆధ్వర్యంలో అడ్డతీగల మండలం సరంపేట గ్రామంలో ఘనంగా సన్మానించడం జరిగింది.

సమాజంలో చదువు ప్రాముఖ్యతను చాటుతూ, మారుమూల ప్రాంతాల నుండి ఉన్నత విద్యను అభ్యసిస్తూ ముందుకు వెళుతున్న మహిళలకు ఈ విజయం ఒక గొప్ప స్ఫూర్తి అని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను కొనియాడారు. చట్టాలపై అవగాహన పెంచుకుని, భవిష్యత్తులో ఆదివాసీలకు, బడుగు బలహీన వర్గాలకు అండదండగా నిలవాలని, న్యాయవాద వృత్తి ద్వారా ప్రజా సేవ చేయాలని ఆకాంక్షించారు.

ఈ సన్మాన కార్యక్రమంలో భాగంగా నూతనంగా లా విద్యను అభ్యసించబోతున్న కారు అరుణ కుమారికి మరియు ఆమె భర్త, డివిజన్ కోఆర్డినేటర్ పీఠ ప్రసాద్ దంపతులకు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర, జిల్లా నాయకులు మరియు కార్యకర్తలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజేతను అభినందించారు. కార్యక్రమంలో నాయకులు మోడీద నూకరాజు,చోడి ప్రదీప్ కుమార్ దొర, చోడి ఏడుకొండలు రావు దొర, బల్లెం గంగాభవాని, లండ శారదాదేవి, కలుముల ప్రసాద్ దొర, పరదా శివ రామకృష్ణ, కలిమి కోట శ్రీను, అన్నిక శ్రీను పాటు అరుణ కుమారి తల్లి దండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఉమ్మడి కార్యాచరణతో ముందుకు సాగాలి

ముమ్మిడివరం ,15అక్టోబర్ 2026(నేటియువతరం)



స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఉమ్మడి వ్యూహంతో ముందుకు సాగాలని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గంలోని మురమళ్లలో శాసనసభ విప్ మరియు ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు కార్యాలయంలో నిర్వహించిన కూటమి సమన్వయ కమిటీ సమావేశంలో రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, నియోజకవర్గ పరిశీలకురాలు సంకర పావని, టీడీపీ కోనసీమ జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి తదితరులతో కలిసి ఎమ్మెల్యే శ్రీ దాట్ల సుబ్బరాజు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి అనుసరించాల్సిన ఉమ్మడి వ్యూహాలు, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణ, గ్రామస్థాయిలో పార్టీ శ్రేణుల భాగస్వామ్యం, కూటమి పార్టీల మధ్య సమన్వయం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.

కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పరస్పర సహకారంతో ఐక్యంగా పనిచేస్తూ ప్రజల్లోకి వెళ్లాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని నాయకులు సూచించారు. ప్రతి గ్రామంలోనూ కూటమి బలాన్ని మరింత పెంచుకుంటూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘనవిజయం సాధించడంతో పాటు సాధ్యమైన చోట ఏకగ్రీవ విజయాలు సాధించే దిశగా సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కూటమి ఐక్యత, సమన్వయం, క్షేత్రస్థాయి కార్యా చరణే విజయానికి కీలకమని నాయకులు స్పష్టం చేశారు.

జిల్లాలో ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేయాలి- అధికారులతో జిల్లా కలెక్టర్

కాకినాడ జిల్లా బ్యూరో, ,15అక్టోబర్ 2026(నేటియువతరం)



రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన వెలువడిన తర్వాత ఈ నెల 14 నుంచే జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి పూర్తిగా అమల్లోకి వచ్చిందని, జిల్లాలో ఎన్నికల కోడ్ పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహణ ప్రక్రియలో భాగంగా గురువారం కాకినాడ కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిణ, ఎన్నికల కోడ్ అమలుపై ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లు, సిబ్బందిక దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రణాళిక ప్రకారం పనిచేయాలన్నారు.

మున్సిపాలిటీలు, మండల పరిషత్తు, జిల్లా పరిషత్తుల ఎన్నికలు జరగనున్నందున, ఈ ఎన్నికలతో సంబంధం ఉన్న అన్ని రెవెన్యూ డివిజన్లు పూర్తిగా ఎన్నికల నిబంధనల పరిధిలోకి వస్తాయనీ స్పష్టం చేశారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాలు ఎన్నికల పరిధిలో లేకపోయిన ప్పటికీ, ఎన్నికల కోడ్ నిబంధనలు మాత్రం మొత్తం జిల్లా వ్యాప్తంగా వర్తిస్తాయని ఆయన తెలిపారు. ఈ నెల 14 నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు ఈ కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఎక్కడా కోడ్ ఉల్లంఘనలు జరగకుండా చూసే పూర్తి బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందని, ప్రత్యేకంగా ప్రతి మండలంలో అధికారులను నియమించామన్నారు. ఎన్నికల ప్రకటన వెలువడిన 24 గంటలలోపు ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న అన్ని రకాల రాజకీయ ప్రకటనలు, ఫోటోలు, పోస్టర్లు, బ్యానర్లను వెంటనే తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే, ప్రకటన వచ్చిన 48 గంటలలోపు పబ్లిక్ ప్రదేశాలలో ఉన్నటువంటి రాజకీయ సంబంధిత పోస్టర్లు, గోడ రాతలు బ్యానర్లను కూడా పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియ పూర్తి చేసుకొని పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలకు నిర్దీత తేదీలు నిర్ణయించ బడ్డాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేయబడి, మూడు రోజుల పాటు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జరుగు తుందన్నారు. అప్పీళ్ల పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియ అనంతరం నవంబరులో పోలింగ్, కౌంటింగ్ నిర్వహించ బడుతుందన్నారు. జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను మూడు విడతలలో నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ వివరించారు.

బీమాబాయి మహిళా మండలి ఆధ్వర్యంలో నీలపల్లి గ్రామంలో ఎంబ్రాయిడరీ శిక్షణా కేంద్రం ప్రారంభం

తాళ్ళరేవు ,15అక్టోబర్ 2026(నేటియువతరం)



కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం నీలపల్లి గ్రామంలో బీమాబాయి మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళలకు మరియు కిషోర బాలికలకు ఎంబ్రాయిడరీ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించిన బీమాబాయి మహిళ మండలి చీఫ్ ఫంక్షనరీ వాసంశెట్టి నందివర్ధన మాట్లాడుతూ మూడు నెలల పాటు కొనసాగే ఈ ఎంబ్రాయిడరీ శిక్షణా కేంద్రం ద్వారా మహిళలను మరియు కిషోర బాలికల నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా ఆదాయ అవకాశాలను పెంచడం లక్ష్యంగా ఉందన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న వారికి ఎంబ్రాయిడరీ ఫ్రేములు,దారాలు,బట్టలు,కత్తెరలు,పేపర్లు పంపిణీ చేశారు.

గొల్లప్రోలులో అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్: పొలిటికల్ ఫ్లెక్సీలు, బ్యానర్లు తొలగింపు

గొల్లప్రోలు ,15అక్టోబర్ 2026(నేటియువతరం)



రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో గొల్లప్రోలు మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి కఠినంగా అమల్లోకి వచ్చింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు పట్టణంలో నిబంధనల అమలును ముమ్మరం చేశారు.

ఇందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన కూడళ్లు, ప్రభుత్వ భవనాలు, విద్యుత్ స్తంభాలు, మరియు వివిధ బహిరంగ ప్రదేశాల్లో రాజకీయ నాయకులు, పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు, బ్యానర్లు, కటౌట్లను మున్సిపల్ సిబ్బంది పూర్తిగా తొలగించారు. అలాగే ఎన్నికల మార్గదర్శకాల ప్రకారం పట్టణంలో ఉన్న పలు రాజకీయ నాయకుల విగ్రహాలను ఎన్నికల నియమావళి ముగిసే వరకు బట్టలతో కప్పి ఉంచారు.

మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా జరిగేందుకు ప్రజలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు పూర్తిగా సహకరించాలని ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి కోరారు. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నేటి నుండి ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ

ముమ్మిడివరం, ,15అక్టోబర్ 2026(నేటియువతరం)

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నగర పంచాయతీ ఎన్నికలకు సంబందించి ఎన్నికల అథారిటీ ఇచ్చిన షెడ్యూలు ప్రకారం 16.10.2026 నుండి ది.18.10.2026 వరకూ ఉ.గం.11.00



ల నుండి మ.గం.3.00 ల వరకూ నామినేషన్లు స్వీకరించబడతాయని అధికారులు తెలియజేశారు. చైర్ పర్సన్ కొరకు నామినేషన్లు వేయు అభ్యర్థులు నగర పంచాయతీ కార్యాలయం నందు ఫస్ట్ ఫ్లోర్ లో ఒక కౌంటర్ ఏర్పాటు చేశామని మరియు 23 వార్డులకు గాను నగర పంచాయతీ కార్యాలయం నందు గ్రౌండ్ ఫ్లోర్ లో 6 కౌంటర్ లను ఏర్పాటు చేయడం జరిగినదని, 19 వ తేది నామినేషన్ల పరిశీలన, 21 తేది నామినేషన్ల ఉపసంహరణల అనంతరం ఫైనల్ అభ్యర్థుల జాబితా ప్రచురణ జరుగుతుందని, నామినేషన్లు వేయుటకు వచ్చు అభ్యర్థులు అభ్యర్థితో పాటు ప్రపోస్ చేయుటకు ఒకరిని మాత్రమే లోపలకు పంపించడం జరుగుతుందని అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులకు సమావేశం నిర్వహించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు అన్ని సౌకర్యాలతో ఏర్పాట్లు చేశామని ముమ్మిడివరం నగర పంచాయతీ కమిషనర్ రవివర్మ తెలిపారు.

6 మున్సిపాలిటీల్లో 191 వార్డులకు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు పూర్తి చేయాలి– జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

కాకినాడ జిల్లా బ్యూరో ,15అక్టోబర్ 2026(నేటియువతరం)

జిల్లాలోని ఆరు మున్సి పాలిటీల పరిధిలో 191 వార్డులకు సంబంధించి 321 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తెలిపారు.

గురువారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి పలు వివరాలను వెల్లడించారు. ఆరు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 2,18, 054 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఈ నెల 28వ తేదీన పోలింగ్, 30వ తేదీన ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియలో రెండు రకాల బ్యాలెట్ పేపర్లను వినియోగించనున్నామని, వార్డు సభ్యుల ఎన్నికకు పింక్ రంగు బ్యాలెట్ పేపర్‌ను, చైర్మన్ ఎన్నికకు తెలుపు రంగు బ్యాలెట్ పేపర్‌ను ఉపయోగించనున్నట్లు వివరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తూ, నిర్దేశించిన ఖర్చుల పరిమితిని మించి వ్యయం చేయరాదని సూచించారు. ఎన్నికల ఖర్చులకు సంబంధించిన వివరాలను సకాలంలో సమర్పించాలన్నారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన 45 రోజుల్లోగా అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చుల వివరాలను సమర్పించాల్సి ఉంటుందని, లేనిపక్షంలో భవిష్యత్తులో నిర్వహించే ఎన్నికల్లో అనర్హతకు గురయ్యే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభపెట్టే ఉద్దేశంతో నగదు, బహుమతులు పంపిణీ చేయరాదని, కులాలు, మతాల పేరుతో ఓట్లు అభ్యర్థించరాదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, స్వేచ్ఛా యుతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

స్ట్రాంగ్ రూములకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికలకు సంబంధించి ప్రజలు, అభ్యర్థులు తమ ఫిర్యాదులను తెలియజేసేందుకు జిల్లా స్థాయిలో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌తో పాటు ప్రతి మండల కేంద్రంలోనూ ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాస్థాయి కంట్రోల్ రూమ్ నంబర్ 8978875559 ప్రకటించారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీకి సంబంధించిన ఫిర్యాదులతో పాటు ఇతర ఎన్నికల ఫిర్యాదులను కంట్రోల్ రూమ్‌కు తెలియజేస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



అభ్యర్థులు ఊరేగింపులు అనుమతుల కోరకు సింగల్ విండో సిస్టం ద్వారా వినియోగించుకోవాలని. వివిధ పత్రిక ప్రకటనలకు గాను ఎం.సి.ఎంసి. సర్టిఫికెట్ పొందాలన్నారు.

జిల్లాలో మొత్తం 430 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, వివిధ కారణాలు, కోర్టు కేసుల నేపథ్యంలో 29 స్థానాలకు ఎన్నికలు నిలిపివేసినట్లు, మిగిలిన 401 స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు వివరించారు.

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాలను కాకినాడ జేఎన్టీయూ, పెద్దాపురం ఎం.ఆర్. కళాశాలలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 1,426 పోలింగ్ కేంద్రాల్లో 436 సమ స్యాత్మక, 270 అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి 151 సమస్యాత్మక, 27 అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి, ఆయా కేంద్రాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించేందుకు సీసీటీవీ ఫుటేజీ, వీడియో కవరేజీ ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న రౌడీ షీటర్లను బైండోవర్ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసుశాఖ తరఫున అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటునట్లు స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి గొల్లప్రోలు మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ

1 చైర్‌పర్సన్, 23 వార్డు కౌన్సిలర్ స్థానాలకు ఏర్పాట్లు

మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక గదులు, 7 బృందాల ఏర్పాటు

ఎన్నికల నిబంధనలు పాటించాలన్న మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి

గొల్లప్రోలు ,15అక్టోబర్ 2026(నేటియువతరం)



గొల్లప్రోలు మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల సందడి ప్రారంభమైంది. మున్సిపాలిటీ పరిధిలోని 1 చైర్‌పర్సన్ స్థానానికి మరియు 23 వార్డు కౌన్సిలర్ స్థానాలకు నేటి నుండి ది.16-10-2026 నుండి 18-10-2026 వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

నామినేషన్ల ప్రక్రియను ఎటువంటి ఆటంకాలు లేకుండా, సులువుగా మరియు సజావుగా సాగేందుకు మున్సిపల్ కార్యాలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. అభ్యర్థుల సౌకర్యార్థం కార్యాలయంలో ప్రత్యేక గదులను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.

ప్రత్యేక బృందాల ఏర్పాటు:

వార్డు కౌన్సిలర్ అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరించేందుకు 6 ప్రత్యేక బృందాలను, అలాగే చైర్‌పర్సన్ అభ్యర్థి నామినేషన్ కోసం 1 ప్రత్యేక బృందాన్ని (మొత్తం 7 బృందాలు) రంగంలోకి దించినట్లు కమిషనర్ వివరించారు. ఈ నామినేషన్ దరఖాస్తులను ఎన్నికల అధికారి, అదనపు ఎన్నికల అధికారి మరియు సహాయ ఎన్నికల అధికారులు స్వయంగా స్వీకరిస్తారని స్పష్టం చేశారు. నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులు, వారిని ప్రతిపాదించే వ్యక్తులు తప్పనిసరిగా ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించి, సహకరించాలని కమిషనర్ దివిజ సంపతి తెలిపారు.

డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా పారిశుధ్య కార్మికులకు పండ్లు, దుస్తుల పంపిణీ





పి .గన్నవరం ,15అక్టోబర్ 2026(నేటియువతరం)

అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి.గన్నవరం నియోజకవర్గం భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జన్మదినాన్ని పురస్కరించుకుని, డాక్టర్ అబ్దుల్ కలాం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పి.గన్నవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పంచాయతీ పారిశుధ్య కార్మికులకు పండ్లు, దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అడబాల భీమాల వెంకటేశ్వరరావు , ఆరుమెళ్లి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పి.గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మోకా ఆనంద సాగర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు సమాజానికి అందిస్తున్న సేవలను కొనియాడుతూ, వారి కృషిని గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. డాక్టర్ అబ్దుల్ కలాం ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

అనంతరం పారిశుధ్య కార్మికులకు పండ్లు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సేవాభావం, మానవత్వం, సామాజిక బాధ్యతకు ప్రతీకగా నిలిచింది.

అయినవిల్లి మండలం మెగా యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో సాయిధరమ్ తేజ్ పుట్టినరోజు వేడుకలు.

పేదలకు అన్నదానం చేసిన మెగా యూత్ ఫోర్స్ సభ్యులు.

అయినవిల్లి ,15అక్టోబర్ 2026(నేటియువతరం)

అయినవిల్లి మండలంలో మెగా యూత్ ఫోర్స్ జాతీయ కన్వీనర్ ఏడిది బాబి మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కన్వీనర్ సుధా చిన్నా గారి ఆదేశాల మేరకు మెగా యూత్ ఫోర్స్ మండల కన్వీనర్ యర్రంశెట్టి పుల్లయ్య నాయుడు ఆధ్వర్యం లో మెగా మేనల్లుడు పుట్టినరోజు







వేడుకలు ఘనంగా నిర్వహించారు . అయినవిల్లి వినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు మరియు వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేసి అనంతరం మెగా అభిమానుల సమక్షంలో యాతం మణికంఠ స్వామి గారు కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమానికి జాయింట్ కన్వీనర్ గుండుమోగుల కొండలరావు , కో కన్వీనర్ యర్రంశెట్టి కృష్ణ , వర్రే సాయి చరణ్, దామిశెట్టి సుధీర్ , కమిటీ సభ్యులు బొబ్బిలి అయ్యప్ప స్వామి, ర్యాలీ పి. రాజు మరియు మెగా ఫ్యామిలీ అభిమానులు పాల్గొని పుట్టినరోజు వేడుకలు విజయవంతం చేశారు

ఉమ్మడి పార్టీల అధిష్టానం ఆదేశిస్తే అయినవిల్లి ఎంపీపీగా పోటీలో మద్ద చంటి భార్య వరలక్ష్మి.



అయినవిల్లి ,15అక్టోబర్ 2026(నేటియువతరం)

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం అయినవిల్లి మండల ప్రజా పరిషత్ స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఎస్సీ మహిళగా కేటాయించబడినది. ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకుడు, పవన్ కళ్యాణ్ ఆశయాలు, ఆదర్శాలతో ఆకర్షితు డై జనసేన పార్టీని గ్రామ గ్రామాన అభివృద్ధి పరిచిన దళిత నాయకుడు, అన్ని వర్గాలప్రజలతోనూ మమేకమైన నాయకుడిగా పేరును పొందిన మద్ద చంటిబాబు భార్య మద్ద వరలక్ష్మి అయినవిల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలుగా ఉమ్మడి పార్టీ అధిష్టానం ఆదేశిస్తే జనసేన పార్టీ తరఫున పోటీలో ఉంటానని తెలిపినారు. ముఖ్యంగా మద్దా చంటిబాబు అధికారంలో ఉన్న వైఎస్ఆర్ పార్టీని వీడి పవన్ కళ్యాణ్ ఆశయాలకు, ఆదర్శాలకు ఆకర్షితుడై, నీతి నిజాయితీ, జీరో బడ్జెట్ తో ఎన్నికల నిర్వహణకు మరియు పేద ప్రజలకు అందుబాటులో ఉండే పార్టీ జనసేన పార్టీ అని నమ్మి, జనసేన పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించి నారు. ముఖ్యంగా ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,మైనార్టీ కులముల లో జనసేన పార్టీ మూలాలను, ఉ నికిని తీసుకుని వెళ్లిన నాయకుడు మద్ద చంటిబాబు. వైయస్సార్ పార్టీలో తనను ఎన్ని ఇబ్బందులు పెట్టినా జనసేన పార్టీ జన సైనికులకు, వీర మహిళలకు అండగా ఉండి గత ఎన్నికలలో జనసేన పార్టీ తరఫున జడ్పిటిసి సభ్యునిగా పోటీ చేసి రెండవ స్థానమును పొందినారు. తను నిరుత్సాహపడక పవన్ కళ్యాణ్ సంకల్పాన్ని దృష్టిలో పెట్టుకుని అయినవిల్లి మండలంలో జనసేన కేడర్ను ఉత్సాహపరిచి 2019 ఎన్నికలలో జనసేన పార్టీ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ విజయమునకు గ్రామ గ్రామాన తిరిగి విజయం చేకూర్చడంలో ప్రముఖ పాత్ర వహించినారు. జనసేన పార్టీలో దళిత జాతి నుండి మంచి గుర్తింపు పొందిన నాయకుడుగా పేరును పొంది, 2019 ఎన్నికలకు అధినాయకుడు పవన్ కళ్యాణ్ అభీష్టం మేరకు ఉమ్మడి పార్టీ ల కలయికకు పి .గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం జనసేన పార్టీలో సమన్వయకర్తగా జనసేన పార్టీ అధిష్టానం నియమించినది. జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీ లను ల నాయకులను కార్యకర్తలను మంచి సమన్వయం చేసి పి. గన్నవరం నియోజవర్గం ఎమ్మెల్యే విజయం లోనూ, అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మథూర్ విజయములోను శక్తివంతం లేకుండా కృషి చేసినారు. పి. గన్నవరం నియోజకవర్గంలో జనసేన పార్టీ లోనికి మొదటిసారిగా వచ్చిన దళిత నాయకుడు మద్ద చంటిబాబు, చంటిబాబు జనసేన పార్టీ రాకతో అన్ని వర్గముల వారు జనసేన పార్టీకి రావడం మొదలుపెట్టినారు. జనసేన పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేసి జనసేన పార్టీ అధ్యక్షులుపవన్ కళ్యాణ్ మనలను పొంది, అన్ని వర్గలలో ప్రజల్లో కరిష్మా ఉన్న నాయకుడిగా పేరును పొందిన మద్ద చంటిబాబు స్థానిక సంస్థల ఎన్నికలలో అయినవిల్లి ఎంపీపీ ఎస్సీ మహిళకు కేటాయించిన సందర్భంగా తన భార్య అయిన మద్ద వరలక్ష్మికి ఉమ్మడి పార్టీల తరుపున అధిష్టానం ఆదేశిస్తే పోటీ చేస్తామని తెలిపినారు. పి. గన్నవరం నియోజకవర్గం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ పార్టీ ఎమ్మెల్యేగా విజయం సాధించి, పి .గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో పాటుపడి, నియోజకవర్గంలో పార్టీ నాయకులను, ప్రజలను సమన్వయం చేసుకొని ప్రజా నాయకుడిగా పేరును పొందిన ఎమ్మెల్యే కృషి వలన మరియు ప్రభుత్వం చేసినటువంటి సంక్షేమ కార్యక్రమాల వలన ఉమ్మడి పార్టీకి పి. గన్నవరం నియోజవర్గంలో బలమైన కేడర్ ఉన్నందున ప్రజలలో దేశాభివృద్ధికి పాటుపడుతున్న నరేంద్ర మోడీ, మరియు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న చంద్రబాబు నాయుడు యొక్క కృషి వలన, రాష్ట్ర చరిత్రలో నూతన శకమును తీసుకుని వచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యొక్క ఆదరణతో అధిష్టానం ఆదేశిస్తే తప్పనిసరిగా అయినవిల్లి ఎంపీపీ పదవిని చేతికించుకుంటామని మద్ద చంటిబాబు వరలక్ష్మి తెలిపినారు. ప్రజల్లో కూడా గత ఎన్నికలలో పోటీ చేసి పరాజయం పొందిన చెందిన,ప్రజా సమస్యలపై పోరాడి , పేదవారికి సహాయకారిగా ఉండి జనసేన పార్టీ విజయంలో కీలక పాత్ర వహించిన మద్ద చంటిబాబు వరలక్ష్మికి అధిష్టానం అయినవిల్లి ఎంపీపీ గా పోటీ చేసే అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నారు.

EDITOR surapureddy srirama murthy SANDHIPUDI ALAMURU MANDALM SANDHIPUDI (V) dr.b.r. ambedkar konaseema district 533232 printed by UNIVERSAL MEDIA,5-10, RAMALAYAM VEEDHI, MANDAPAM VILLAGE, SANKHAVARAM MANDAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533406. .PRGI Reg.No. APTEL/26/A3655. Email: sriram.dece@gmail.com CELL NUM 9849875574

గొల్లప్రోలు మండలంలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం

గొల్లప్రోలు ,15అక్టోబర్ 2026(నేటియువతరం)

గొల్లప్రోలు మండల వ్యాప్తంగా ఉన్న అన్ని రైతు సేవా కేంద్రాలలో (ఆర్ బికె)ఈరోజు సామూహిక ఎలుకల నిర్మూలనా కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఇందులో భాగంగా చేబ్రోలు గ్రామంలో నిర్వహించిన అవగాహన సదస్సులో పిఠాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు పి. స్వాతి, మండల వ్యవసాయ అధికారి కె.వి.వి. సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు రైతులకు ఎలుకల వల్ల పంటలకు జరిగే నష్టాన్ని వివరించి, వాటి నివారణకు వాడే బ్రోమోడయోలిన్ మందును కలిపే విధానంపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. అనంతరం రైతు సేవా కేంద్రం ద్వారా రైతులకు ఉచితంగా మందును పంపిణీ చేశారు.





మందు కలిపే విధానం మరియు మోతాదు:

ఎలుకల నివారణకు మందు ఎరను తయారు చేయడానికి క్రింది మోతాదును పాటించాలని అధికారులు సూచించారు:

నూకలు: 96 గ్రాములు

వంట నూనె: 2 గ్రాములు

బ్రోమోడయోలిన్ మందు: 2 గ్రాములు

ఈ మూడింటిని బాగా కలిపి, చిన్న చిన్న పొట్లాలుగా కట్టాలి. ఈ పొట్లాలు లేదా ఎరలను పొలాల్లో ఎలుకలు తిరిగే బోరియల (కన్నాల) వద్ద ఉంచడం ద్వారా ఎలుకలను సమర్థవంతంగా నిర్మూలించవచ్చని వ్యవసాయ అధికారులు తెలిపారు. మండలంలోని రైతులందరూ ఈ పద్ధతిని పాటించి పంట నష్టాన్ని నివారించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని పెద్ద సంఖ్యలో రైతులు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు

స్థానిక ఎన్నికలను పగడ్బందీగా నిర్వహిస్తాం: కలెక్టర్



ప్రకాశం జిల్లా బ్యూరో ,15అక్టోబర్ 2026(నేటియువతరం)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఒంగోలు కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ రాజాబాబు మీడియాతో మాట్లాడారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుంచే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ తక్షణమే అమల్లోకి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల షెడ్యూల్ వివరాలను కలెక్టర్ వెల్లడించారు.

ఎన్నికల కోడ్ అమలుపై జేసీ ఆదేశాలు

ప్రకాశం జిల్లా బ్యూరో ,15అక్టోబర్ 2026(నేటియువతరం)



ప్రకాశం జాయింట్ కలెక్టర్ జేసీ కల్పనా కుమారి తన కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. శాఖల వారీగా అమలవుతున్న కార్యక్రమాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూచ తప్పకుండా అమలు చేస్తూ, నిబంధనలకు అనుగుణంగా శాఖాపరమైన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, మార్కెటింగ్, ఐసీడీఎస్, గనుల శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ పనుల్లో అలసత్వం తగదు

ప్రకాశం జిల్లా బ్యూరో ,15అక్టోబర్ 2026(నేటియువతరం)



విద్యుత్ శాఖ విధుల నిర్వహణలో అలసత్వం తగదని ప్రకాశం జిల్లా ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు అన్నారు. ఒంగోలులోని విద్యుత్ భవన్లో గురువారం నిర్వహించిన సమీక్షలో పెండింగ్ పనులు, పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్ పథకాలు, మీటర్లు, ట్రాన్స్ ఫార్మర్ల పరిస్థితి, విద్యుత్ బకాయిలపై సమీక్షించి అధికారులకు సూచనలు చేశారు. సమావేశంలో ఈఈలు, డీఈఈలు, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల విధులు బాధ్యతగా నిర్వహించాలి: కలెక్టర్

ప్రకాశం జిల్లా బ్యూరో ,15అక్టోబర్ 2026(నేటియువతరం)



ఒంగోలు మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పారదర్శకంగా, బాధ్యతాయుతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజాబాబు ఆదేశించారు. ప్రకాశం భవన్లో ఈఆర్డీలు, ఏఈఆర్డీఓలకు శిక్షణ ఇచ్చారు. ఈ నెల 16 నుంచి 18 వరకు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించాలని సూచించారు. 19న పరిశీలన, 21న ఉపసంహరణ ప్రక్రియతోపాటు తుది జాబితా ప్రకటించాలని తెలిపారు.

స్థానిక ఎన్నికల్లో విజయమే కూటమి లక్ష్యం.

అభివృద్ధి, సంక్షేమమే కూటమి విజయానికి నాంది.

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్.

అమలాపురం ,15అక్టోబర్ 2026(నేటియువతరం)

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఉమ్మడి వ్యూహంతో ముందుకు సాగాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సమీక్ష సమావేశంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ సానా సతీష్, జనసేన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి సిరిగినేడి వెంకటేశ్వరరావు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజుతో కలిసి మంత్రి సుభాష్ పాల్గొన్నారు. అలాగే ముమ్మిడివరం నియోజకవర్గం మురమళ్లలో ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు కార్యాలయంలో నిర్వహించిన కూటమి సమన్వయ కమిటీ సమావేశంలో నియోజకవర్గ అబ్జర్వర్ సుంకర పావని, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, టీడీపీ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ అధ్యక్షుడు గుత్తుల సాయితో కలిసి మంత్రి పాల్గొన్నారు.





ఈ సమావేశాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన ఉమ్మడి వ్యూహాలు, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణ, కూటమి పార్టీల మధ్య సమన్వయంపై విస్తృతంగా చర్చించారు. నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ స్థానిక సంస్థల్లో విజయాలు, ఏకగ్రీవ ఫలితాలు సాధించే దిశగా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో 94% స్ట్రైక్ రేట్ సాధించిన విధంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అంతకుమించి విజయం సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. కూటమి పక్షాలతో సమన్వయం చేసుకొని చేయి చేయి కలిపి ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

అమలాపురం మెడ్ యునైటెడ్ ఆసుపత్రిలో అత్యాధునిక ఎమర్జెన్సీ, ట్రామా కేర్ సెంటర్ ప్రారంభం.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం - మంత్రి వాసంశెట్టి సుభాష్.

అమలాపురం . ,15అక్టోబర్ 2026(నేటియువతరం)

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ఎస్.కే.బి.ఆర్ కళాశాల రోడ్‌లోని మెడ్ యునైటెడ్ హాస్పిటల్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక ఎమర్జెన్సీ, అండ్ ట్రామా కేర్ సెంటర్‌ను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావుతో కలిసి గురువారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రమాదాలు, గుండె సంబంధిత సమస్యలు, బ్రెయిన్ స్ట్రోక్ వంటి అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో వైద్యం అందించడం ఎంతో ముఖ్యమన్నారు. అధునాతన వైద్య సదుపాయాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు.

కోనసీమ ప్రాంతంలో వైద్య సేవల విస్తరణకు కిమ్స్ వైద్య కళాశాల అధినేత, చైతన్య గ్రూప్ చైర్మన్ చైతన్య రాజు చేస్తున్న కృషి ప్రశంసనీయమని వారు అన్నారు. వైద్య విద్య, ఆధునిక వైద్య సదుపాయాల అభివృద్ధి, నాణ్యమైన వైద్య సేవల లభ్యత వంటి అంశాల్లో ఆయన నాయకత్వం ప్రాంతీయ వైద్య రంగానికి తోడ్పాటునందిస్తోందని ఎమ్మెల్యే ఆనందరావు తెలిపారు. అత్యవసర సమయాల్లో రోగులకు సకాలంలో చికిత్స అందించేలా వైద్య సదుపాయాలను బలోపేతం చేయడం ప్రజారోగ్య పరిరక్షణకు దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, కర్రి దత్తుడు, సీబీఓ విజయ్, కిమ్స్ ప్రతినిధి సురేష్, గుమ్మళ్ల శివప్రసాద్, పార్వతి పాల్గొన్నారు.





మెడ్‌యునైటెడ్ హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ రాజీవ్, డాక్టర్ సురేంద్ర, డాక్టర్ ప్రణీత్ (ఎమర్జెన్సీ); డాక్టర్ అశోక్ (జనరల్ మెడిసిన్); డాక్టర్ రఘువీర (కార్డియాలజీ); డాక్టర్ రామ్ అభిషేక్, డాక్టర్ హరిప్రియ (న్యూరో ఫిజీషియన్లు); డాక్టర్ కిషోర్ (మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్); డాక్టర్ సుధీర్, డాక్టర్ లహరి, డాక్టర్ సునీల్ కుమార్ (సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ) తదితరులు పాల్గొన్నారు.

ఈ కేంద్రంలో ప్రమాద బాధితులు, గుండెకు సంబంధించిన అత్యవసర సమస్యలు, బ్రెయిన్ స్ట్రోక్‌తో పాటు ఇతర క్లిష్టమైన వైద్య పరిస్థితులకు సత్వర చికిత్స అందించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. కోనసీమ, అమలాపురం పరిసర ప్రాంతాల ప్రజలకు అత్యవసర వైద్య సేవలను మరింత చేరువ చేయడమే ఈ కేంద్రం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.

దేశ అణు, సాంకేతిక రంగాలకు అబ్దుల్ కలాం దిశానిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి


అబ్దుల్ కలాం ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి

ఆంధ్ర ప్రదేశ్ హస్తకళల నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్

బ్యూరో చీఫ్ ,15అక్టోబర్ 2026(నేటియువతరం)

జాతి గర్వించ దగ్గ శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏ పి జే. అబ్దుల్ కలాం గారి జయంతి సందర్భంగా ఆ మహనీయునికి జనసేన పార్టీ తరపున ఘన నివాళి అర్పిస్తున్నట్లు జనసేన పార్టీ రాష్ట్ర వ్యవహారాల కమిటీ సభ్యులు రాష్ట్ర పార్టీ జాయినింగ్ కమిటీ సభ్యులు ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు ఆంధ్ర ప్రదేశ్ హస్తకళల నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు.





భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. అబ్దుల్ కలాం గారి ఆశయాలకు ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న ఏకైక నాయకుడు మన జనసేనాని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు ఈ సందర్భంగా దేశాభివృద్ధికి, సమాజానికి కలాం అందించిన అనమాన సేవలను స్మరించుకున్నారు.

కలాంను "స్ఫూర్తి శిఖరం"గా అభివర్ణించారు. ఆయన ఒక అరుదైన వ్యక్తిత్వమని, భారత అణు, సాంకేతిక రంగాలకు సరికొత్త దిశానిర్దేశం చేసిన దార్శనికుడని కొనియాడారు. కలాం జయంతి సందర్భంగా ఆ మహనీయుడి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ పిలుపునిచ్చారు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన సందేశంలో.. రామేశ్వరంలోని ఒక సామాన్య కుటుంబంలో జన్మించి, దేశం గర్వించే శాస్త్రవేత్తగా, "ప్రజా రాష్ట్రపతి"గా కలాం ఎదిగిన తీరును కొనియాడారు. ఎస్ఎల్వీ-3, అగ్ని, పృథ్వి క్షిపణుల రూపకల్పన, పోఖ్రాన్-2 అణు పరీక్షలు, టెక్నాలజీ విజన్ 2020 వంటి కీలక ఘట్టాలలో ఆయన పోషించిన అద్వితీయ పాత్రను ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ గుర్తుచేసుకొన్నారని అన్నారు. సామాన్య నేపథ్యం ఉన్నత లక్ష్యాల సాధనకు అడ్డంకి కాదని కలాం జీవితం నిరూపిస్తుందన్నారు. యువత , విద్యార్థులు అబ్దుల్ కలాం బాటలో నడుస్తూ వారి సమాజ స్ఫూర్తి నీ ఆదర్శంగా ముందుకు నడవాలని అదే ఆ మహనీయునికి మనమిచ్చే నిజమైన నివాళి అని డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు శాస్త్రీయ దృక్పథం, స్వయం సమృద్ధి, నిరంతర అభ్యాసం వంటి ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన గౌరవమని జనసేన పార్టీ రాష్ట్ర వ్యవహారాల కమిటీ సభ్యులు రాష్ట్ర పార్టీ జాయినింగ్ కమిటీ సభ్యులు ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు ఆంధ్ర ప్రదేశ్ హస్తకళల నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ పేర్కొన్నారు.

పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అండగా కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ.





అమలాపురం ,15అక్టోబర్ 2026(నేటియువతరం)

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి. గన్నవరం మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ లబ్ధిదారులకు ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ, వైద్య చికిత్సల కోసం అధికంగా ఖర్చు చేసి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు మన కూటమి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తోందని తెలిపారు. కష్టకాలంలో ఉన్న ప్రజలకు భరోసా కల్పించడం ఎంతో ముఖ్యమని, ఆపదలో ఉన్నవారికి సహాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని పేర్కొన్నారు.

ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో 103 మంది లబ్ధిదారులకు రూ.42,44,571/- ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇప్పటివరకు పి. గన్నవరం నియోజకవర్గంలో మొత్తం 1,764 మందికి రూ.11,05,23,627/- సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

పేద ప్రజల ఆరోగ్యానికి, ఆర్థిక భద్రతకు అండగా నిలుస్తూ, అవసరమైన సమయంలో బాధిత కుటుంబాలకు భరోసా కల్పిస్తున్న కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అమలాపురంలో నూతన జిల్లా ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభం.

అమలాపురం ,15అక్టోబర్ 2026(నేటియువతరం)





అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కార్యాలయాన్ని అమలాపురంలో గురువారం ప్రారంభించారు. జిల్లాకు సంబందించిన పాత్రికేయులు ఈ కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలిపారు. జిల్లాలో పాత్రికేయ వృత్తి విలువలు పెంచి అందరి మన్ననలను పొందాలని కుల మత వర్గ విచక్షణ లేకుండా రాజకీయాల కతీతంగా పనిచేయాలని తీర్మానించారు . ఈ కార్యక్రమంలో పెంటా నాగ శ్రీనువాస్, సూరపురెడ్డి శ్రీరామ్, బి ఎ జె రెడ్డి బాబు, శీలం సుబ్రహ్మణ్యం, సత్తి సత్య ప్రసాద్, కోటిపల్లి రామారావు, దేవు మహేష్, రంబాల వీరబాబు, ఇళ్ల విక్రమరావు, డి వెంకటేశ్వర రావు, బి ఎల్ సూర్య, ఎస్ ఎస్ ఆర్ ప్రసాద్, లీగల్ అడ్వైజర్ కన్నీడి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసుల సమాయత్తం

గొల్లప్రోలు ,15అక్టోబర్ 2026(నేటియువతరం)

రాబోయే మున్సిపల్ ఎన్నికలను అత్యంత ప్రశాంతంగా, పారదర్శక వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులు అన్ని విధాలా సమాయత్తమవుతున్నారు. కాకినాడ జిల్లా గొల్లప్రోలు పోలీస్ స్టేషన్‌లో గురువారం పిఠాపురం సీఐ జి.వి.వి. సత్యనారాయణ పోలీస్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, శాంతిభద్రతల పరిరక్షణపై ఆయన సిబ్బందికి పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.





ఈ సందర్భంగా సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని ఆదేశించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే శక్తులపై ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించేలా చూడాలన్నారు.

అనంతరం, ఆయన గొల్లప్రోలు పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి, అక్కడి భద్రతా పరిస్థితులను పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిసేలా పోలీసు సిబ్బంది అంతా పరస్పర సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని సీఐ పిలుపునిచ్చారు.

అమలాపురం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా నల్లా శ్రీధర్.

చివరి నిమిషంలో జనసేనకు రెండు మున్సిపాలిటీలు కేటాయింపు.

అమలాపురం ,15అక్టోబర్ 2026(నేటియువతరం)

అమలాపురం మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థిగా జనసేన పార్టీ నుంచి నల్లా శ్రీధర్ పేరు ఖరారైనట్లు రాజకీయ వర్గాల్లో సమాచారం వినిపిస్తోంది. చివరి నిమిషంలో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో అమలాపురం, ముమ్మిడివరం మున్సిపాలిటీలను జనసేన పార్టీకి కేటాయించినట్లు తెలుస్తోంది. అమలాపురం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ఎంపికపై కొంతకాలంగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి. జనసేన పార్టీ తరఫున నల్లా శ్రీధర్ పేరును పరిశీలించినట్లు సమాచారం. అయితే అభ్యర్థిత్వంపై పార్టీ నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.



చివరి నిమిషంలో జరిగిన ఈ పరిణామాలతో జనసేన పార్టీ శ్రేణుల్లో ఆసక్తి నెలకొంది. అమలాపురం మున్సిపాలిటీ అభ్యర్థిగా నల్లా శ్రీధర్ పేరు ఖరారైందన్న ప్రచారంతో పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం వ్యక్తమవుతున్నట్లు తెలుస్తోంది.

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల గడువు సమీపిస్తున్న నేపథ్యంలో అభ్యర్థుల ఎంపిక, పార్టీల మధ్య సీట్ల సర్దుబాటుపై ఉత్కంఠ కొనసాగుతోంది. జనసేన పార్టీ నుంచి అధికారిక ప్రకటన వెలువడితేనే అమలాపురం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి విషయంలో స్పష్టత రానుంది.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు.

జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వసంత మాధవి.

అమలాపురం ,15అక్టోబర్ 2026(నేటియువతరం)

.స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారిని పి. వసంత మాధవి తెలిపారు. ఈదరపల్లిలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో గురువారం జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో అధికార యంత్రాంగం సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ఎన్నికల నియమావళిని అతిక్రమించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఎటువంటి తప్పిదాలకు ఆస్కారం ఇవ్వరాదన్నారు. అనంతరం సీఈవో వసంత మాధవి విలేకరులతో మాట్లాడుతూ స్థానిక ఎన్నికలకు సంబంధించి మండలాల వారీగా జోనల్ అధికారులు,రూట్ అధికారులు ఎంతమంది అవసరమంటారో వివరాలను ఎంపీడీవోల నుంచి తీసుకున్నామన్నారు.స్థానిక ఎన్నికలు కీలకమైన హైపర్ సెన్సిటివ్,సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల వివరాలను సాయంత్రంలోగా తెలియజేయాలని సూచించామన్నారు.స్థానిక ఎన్నికలకు బ్యాలెట్ బాక్సులు ఎంత మేర అవసరమో, వెహికల్స్ ఎన్ని కావాలో వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండలాల వారీగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వివరాలను సమర్పించాలని ఆదేశించామన్నారు.ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ నాయకుల చిత్రపటాలు తీసి భద్రపరచాలని సూచించామన్నారు. ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు స్థానిక ఎన్నికలను నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని సీఈఓ వసంత మాధవి వివరించారు.



కాకిలేటి సత్తిబాబు తండ్రి ప్రథమ వర్ధంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం: ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ.

పి .గన్నవరం ,15అక్టోబర్ 2026(నేటియువతరం)

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలం, నేదునూరు ఎస్. సావరం గ్రామంలో జనసేన పార్టీ నాయకులు కాకిలేటి సత్తిబాబు తండ్రి కీర్తిశేషులు కాకిలేటి నాగరాజు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని పి. గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులుగిడ్డి సత్యనారాయణ ప్రారంభించారు.







ఈ సందర్భంగా తొలుత కాకిలేటి నాగరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, తండ్రి ప్రథమ వర్ధంతి సందర్భంగా పేదలకు, అవసరమైన వారికి ఉపయోగపడేలా ఉచిత మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయాలనే కాకిలేటి సత్తిబాబు ఆలోచన అభినందనీయమని అన్నారు.

కుటుంబ సభ్యుని వర్ధంతిని సేవా కార్యక్రమంగా నిర్వహించడం గొప్ప విషయమని, రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంపొందించుకుని, ఇటువంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, జనసేన నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఇన్ ఛార్జ్ సాగర్ కు ఘన సత్కారం

నరేంద్రపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశం.

ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ.

నరేంద్రపురం గ్రామానికి అండగా ఉంటా

పి. గన్నవరం నియోజకవర్గం ఇన్ ఛార్జ్ మోకా ఆనంద సాగర్.

నరేంద్రపురం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి. గన్నవరం నియోజకవర్గంలోని నరేంద్రపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు విత్తనాల ఆది నారాయణ అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా పి. గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ శ్రీ మోకా ఆనంద సాగర్ పాల్గొన్నారు.



ఈ సందర్భంగా మోకా ఆనంద సాగర్ మాట్లాడుతూ.. చారిత్రక ప్రాధాన్యత కలిగిన నరేంద్రపురం గ్రామం పేరులోనే ప్రత్యేకత ఉందని, రాజరాజ నరేంద్రుడి చారిత్రక వారసత్వాన్ని, స్వామి వివేకానందుడి నరేంద్ర నామాన్ని ప్రస్తావిస్తూ గ్రామ విశిష్టతను వివరించారు.

నరేంద్రపురం గ్రామంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, గ్రామంలోని పలువురు పెద్దలతో తనకు ఉన్న సాన్నిహిత్యాన్ని పంచుకున్నారు. ముఖ్యంగా గుత్తుల చంటి తో తనకు ఉన్న పరిచయం, ఆయన నియోజకవర్గానికి చేసిన సేవలను ప్రస్తావించారు.

గ్రామ ప్రజలతో తనకున్న అనుబంధాన్ని మరింత బలోపేతం చేసుకుంటూ, రైతులకు, ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ఎల్లప్పుడూ అండగా ఉంటానని మోకా ఆనంద సాగర్ స్పష్టం చేశారు.

తల్లీబిడ్డల ఆరోగ్య పరిరక్షణలో ఆసుపత్రుల పాత్ర కీలకం.

అశ్వినీ తల్లి పిల్లల ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ.

అంబాజీపేట ,15అక్టోబర్ 2026(నేటియువతరం)

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అంబాజీపేట మండలం, అంబాజీపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అశ్వినీ తల్లి పిల్లల ఆసుపత్రిని పి. గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, నవజాత శిశువులు, చిన్నపిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండటం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. తల్లి ఆరోగ్య సంరక్షణ, శిశువుల ఎదుగుదల పర్యవేక్షణ, వైద్య పరీక్షలు, అనారోగ్య సమస్యలకు సకాలంలో చికిత్స అందించడం ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లోనే వైద్య సేవలు అందుబాటులోకి రావడం వల్ల ప్రజలకు దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణ భారం, సమయం, ఖర్చు తగ్గుతాయని, అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో వైద్య సహాయం పొందేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.



తల్లీబిడ్డల ఆరోగ్యమే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని పేర్కొంటూ, అశ్వినీ తల్లి పిల్లల ఆసుపత్రి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ, తల్లీబిడ్డల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అండగా కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ.

అమలాపురం ,15అక్టోబర్ 2026(నేటియువతరం)





డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి. గన్నవరం మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ లబ్ధిదారులకు ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ, వైద్య చికిత్సల కోసం అధికంగా ఖర్చు చేసి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు మన కూటమి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తోందని తెలిపారు. కష్టకాలంలో ఉన్న ప్రజలకు భరోసా కల్పించడం ఎంతో ముఖ్యమని, ఆపదలో ఉన్నవారికి సహాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని పేర్కొన్నారు. ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో 103 మంది లబ్ధిదారులకు రూ. 42,44,571/- ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇప్పటివరకు పి. గన్నవరం నియోజకవర్గంలో మొత్తం 1,764 మందికి రూ. 11,05,23,627/- సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

పేద ప్రజల ఆరోగ్యానికి, ఆర్థిక భద్రతకు అండగా నిలుస్తూ, అవసరమైన సమయంలో బాధిత కుటుంబాలకు భరోసా కల్పిస్తున్న కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృషితో నియోజకవర్గానికి 219 సీఎంఆర్ఎఫ్ చెక్కులు.

రూ.1,02,39,451 ఆర్థిక సహాయం మంజూరు .

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే బండారు

కొత్తపేట ,15అక్టోబర్ 2026(నేటియువతరం)



కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని నిరుపేద, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పించేందుకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేసిన కృషి ఫలితంగా ఈ నెల ఎనిమిదవ తేదీ నాటికి నియోజకవర్గానికి మొత్తం 219 సీఎంఆర్ఎఫ్ చెక్కులు, రూ. 1,02,39,451 /- (ఒక కోటి రెండు లక్షల ముప్పై తొమ్మిది వేల నాలుగు వందల యాభై ఒకటి రూపాయల) ఆర్థిక సహాయం అందింది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్య ఖర్చులు భరించలేని పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ నిధులు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయని పేర్కొన్నారు. అర్హులైన బాధితులకు ప్రభుత్వ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

మండలాల వారీగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల వివరాలు

1. ఆత్రేయపురం మండలం: 58 చెక్కులు – రూ. 29,91,257
2. రావులపాలెం మండలం: 63 చెక్కులు –రూ. 31,74,565
3. కొత్తపేట మండలం: 62 చెక్కులు – రూ. 24,18,689
4. ఆలమూరు మండలం: 36 చెక్కులు – రూ. 16,54,940

మొత్తం: 219 చెక్కులు– రూ. 1,02,39,451.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు, సహాయ నిధులు అందేలా కృషి కొనసాగిస్తానని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు.

అమలాపురం మున్సిపల్ ఎన్నికలకు అధికారుల సన్నద్ధం

మున్సిపల్ -కమిషనర్ నిర్మల్ కుమార్.

36 వార్డుల్లో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు.

నామినేషన్ల స్వీకరణకు 9 కౌంటర్లు ఏర్పాటు.

9 సమస్యాత్మక ప్రాంతాల గుర్తింపు..

ఎస్కేబీఆర్ కళాశాలలో ఓట్ల లెక్కింపు.



అమలాపురం ,15అక్టోబర్ 2026(నేటియువతరం)

అమలాపురం మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన మార్గదర్శకాలు, అభ్యర్థులు పాటించాల్సిన నిబంధనలను ఆయన వివరించారు. జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

అమలాపురం పట్టణంలోని 36 వార్డులకు సంబంధించి ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు సిబ్బందికి శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 14న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగా, అక్టోబర్ 16 నుంచి 18వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 19న నామినేషన్ల పరిశీలన, 20న నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ఉంటుందని వివరించారు.

మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ కోసం తొమ్మిది కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి సంబంధించి ప్రత్యేకంగా ఒక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఓట్ల లెక్కింపు కోసం ఎస్కేబీఆర్ కళాశాలలో ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

క్యూఆర్ కోడ్ విధానాన్ని రద్దు చేయాలి.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి.. కమీషన్ పెంచాలి.

జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన కోనసీమ డీలర్ల సంఘం.

అమలాపురం ,15అక్టోబర్ 2026(నేటియువతరం)

రాష్ట్రవ్యాప్తంగా రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, రేషన్ సరుకుల పంపిణీలో అమలు చేస్తున్న క్యూఆర్ కోడ్ విధానాన్ని రద్దు చేయాలని కోనసీమ జిల్లా రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. చాలీచాలని కమీషన్‌తో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వృద్ధులకు,వికలాంగులకు, బెడ్ పేషంట్ లకు రేషన్ సరుకులు డోర్ డెలివరీ చేస్తూన్నామని డీలర్ల కమీషన్‌ను పెంచి తమకు న్యాయం చేయాలని కోరారు.



ఈ మేరకు కోనసీమ జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు అడపా వెంకటరమణ ఆధ్వర్యంలో ప్రతినిధులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ వై. ఖోమ్ నైడియాదేవిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ పంపిణీలో క్యూఆర్ కోడ్ విధానం వల్ల డీలర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని, ఆ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ప్రస్తుతం అందుతున్న కమీషన్ నిర్వహణ ఖర్చులకు సరిపోవడం లేదని, దీంతో డీలర్లు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.అంతేకాకండా గోనె సంచులు కూడా ప్రభుత్వానికి తిరిగి ఇవ్వాలని అంటున్నారని తిరిగి ఇవ్వడం వల్ల తమకు కనీసం రూమ్ రెంట్లు, కరెంట్ బిల్లు కట్టుకోవడానికి చేతిలో సిల్లిగవ్వ కూడా ఉండదని వారు వాపోయారు గత ప్రభుత్వంలో ప్రభుత్వానికి ఇచ్చిన గోనె సంచులు తాలూకు డబ్బులు రాష్ట్ర వ్యాప్తంగా కోట్ల రూపాయల్లో డీలర్లకు చెల్లించాల్సి ఉందని వెంటనే వాటిని చెల్లించాలని వారు డిమాండ్ చేశారు డీలర్ల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, కమీషన్ పెంపుతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో దొమ్మేటి ఏడుకొండలు గుద్దటి సుబ్బారావు మంగిపూడి కిషోర్, ఎన్ అన్నపూర్ణ, ఎన్ బాల, పి సత్యనారాయణ, పి ప్రసాద్, వై తాతాజీ, ఎన్ బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

నేడు మూలా నక్షత్రం జగన్మాతకు అత్యంత పవిత్రమైన రోజు..

శ్రీ లలితా త్రిపురసుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం

శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి ఆలయంలో విశేష పూజలు అబిషేకాలు హోమాలు

బ్యూరో చీఫ్ ,15అక్టోబర్ 2026(నేటియువతరం)

దసరా సందర్భంగా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఓం శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి ఆలయంలో కనీవినీ ఎరుగని రీతిలో విశేష పూజలు అబిషేకాలు హోమాలు అర్చనలు అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయడం జరుగుతుంది. ఈ పవిత్రమైన శక్తి స్వరూపిణి అత్యంత మహిమగల అమ్మలగన్న అమ్మ జగన్మాత ఓం శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి ఆలయం నిత్యం భక్తులతో అలరారుతుంది. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను రాష్ట్ర చరిత్రలో అత్యంత వైభవంగా నిర్వహించి భక్తినీ చాటుకొన్నారు. గురువారం ఓం శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారం లో భక్తులకు దర్శనం కల్పించారు. నేడు మూలా నక్షత్రం జగన్మాతకు అత్యంత పవిత్రమైన రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొననున్న సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నేడు నాయకులు ఎమ్మెల్యే లు ఉన్నతాధికారులు పాల్గొననున్న సందర్భంగా భారీ స్థాయిలో చర్యలు చేపట్టారు. నేడు శ్రీ లలితా త్రిపురసుందరీ దేవి అలంకారంలో శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. నిత్యం విశేష పూజలు అబిషేకాలు హోమాలు అర్చనలు అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



జీవీఎంసీ ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు

విశాఖపట్నం, ,15అక్టోబర్ 2026(నేటియువతరం)





గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ రెండో సాధారణ ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షలో ఎన్నికల సన్నద్ధత, భద్రత, వ్యయ పర్యవేక్షణ, పోలింగ్, ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీ ఎన్నికల నియమావళి తప్పనిసరిగా పాటించాలి

విశాఖపట్నం ,15అక్టోబర్ 2026(నేటియువతరం)



జీవీఎంసీ ఎన్నికలు–2026లో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలని జీవీఎంసీ కమిషనర్, అదనపు ఎన్నికల అధికారి కేతన్ గార్గ్ స్పష్టం చేశారు.

ప్రచార పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలపై ముద్రణ సంస్థ, ప్రచురణకర్త వివరాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ఆస్తులపై ప్రచార సామగ్రి ఏర్పాటు చేయరాదని, ప్రైవేటు స్థలాల్లో యజమాని అనుమతితో పాటు జీవీఎంసీ అనుమతి పొందాలని సూచించారు. ప్రచార వాహనాలకు సంబంధిత రిటర్నింగ్ అధికారుల అనుమతి తీసుకోవాలని, సభలు, ఊరేగింపులు, మైకుల వినియోగానికి పోలీసుల అనుమతి తప్పనిసరని పేర్కొన్నారు.

నిబంధనల పర్యవేక్షణకు 10 తనిఖీ బృందాలు, 20 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నగదు, మద్యం, బహుమతులు పంపిణీ చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై జీవీఎంసీ కంట్రోల్ రూమ్ నంబర్ 1800 4250 0009కు సమాచారం అందించాలని కమిషనర్ కోరారు.

విశాఖ మేయర్ అభ్యర్థిని గా వరుదు కళ్యాణి.



విశాఖపట్నం,
,15అక్టోబర్ 2026(నేటియువతరం)

ఒక పార్టీ టెన్షన్ వీడింది. వైయస్సార్సీపి విశాఖపట్నం మేయర్ అభ్యర్థినిగా ప్రస్తుత ఎమ్మెల్సీ, వరుదు కళ్యాణి ని ఎంపిక చేసినట్లు ఆ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి గురువారం రాత్రి ప్రకటించారు. కొప్పుల వెలమ సామాజిక వర్గానికి చెందిన వరుదు కళ్యాణి ఎమ్మెల్సీ తో పాటు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా కొనసాగుతున్నారు

విశాఖ కూటమి మేయర్ అభ్యర్థినిగా ముక్కా శ్రావణి?



విశాఖపట్నం ,15అక్టోబర్ 2026(నేటియువతరం)

విశాఖ మేయర్ అభ్యర్థినిగా ముక్కా శ్రావణిని ఈరోజు కూటమి ప్రభుత్వం ప్రకటించే అవకాశం ఉంది. ఆమె ఎంపిక దాదాపు ఖరారు అయినట్లు సమాచారం. ముక్కా శ్రావణి తండ్రి ముత్యాల నాయుడు సుదీర్ఘకాలం నుంచి టీడీపీలో కొనసాగుతున్నారు. శ్రావణి ప్రస్తుతం వైద్యురాలుగా కొనసాగుతున్నారు.

నేటి యువతరం

నాయకుడు అల్లూరి వెంకట్!





- అందరికీ స్ఫూర్తిదాయకుడు
- పోరాడాడు- పదవి రేసులో ఉన్నాడు
- నాతవరం జడ్పిటిసి

జనసేన అభ్యర్థిగా రేసులో ముందంజ

- పదవి లేనప్పుడే పవన్ కోసం పోరాడాడు
- ఉపముఖ్యమంత్రి ఆశయాలను

జనసైనికులు విలువలను కాపాడుతాడు

- నాదెండ్ల ఆశీస్సులతో జనసేనలో చురుగ్గా కొనసాగాడు







- సీఎం రమేష్ ఆశీస్సులు కలిగి ఉన్నాడు
- రబ్బరు చెప్పులు వేసుకున్న సామాన్యుడిని రాజకీయ నాయకుడిగా చూడాలన్న పవన్ కల్యాణ్ ఆలోచనకు ప్రతిరూపంగా అల్లూరి వెంకట్!



నాతవరం,15అక్టోబర్ 2026(నేటియువతరం)

మారుమూల పల్లెటూరు నుంచి రాష్ట్రస్థాయి రాజకీయాల వరకు..

జనసేనలో దశాబ్దానికి పైగా రాజకీయ ప్రస్థానం

కూరగాయల దుకాణం నిర్వహించే తల్లిదండ్రుల కుమారుడిగా

మొదలై.. ఉద్యమాలు, ప్రజా పోరాటాలు జనసేన కార్యక్రమాల

వరకు సాగిన రాజకీయ ప్రయాణం

ఉన్నత విద్య, ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలున్నా ప్రజాసేవపై ఉన్న

అమితమైన ఆసక్తితో రాజకీయాల్లో కాసుకొగింపు

ప్రత్యేక హోదా ఉద్యమాలు, విద్యార్థి ఆందోళనలు.. పోలీసుల

అదుపులోకి వెళ్లని సందర్భాలున్నో

నర్సీపట్నంలో జనసేన ప్రారంభ దశ నుంచే నియోజకవర్గ

మొట్టమొదటి జనసైనికుడిగా క్రియాశీల కార్యకర్తగా ప్రత్యేక

గుర్తింపు

జనసేన కార్యక్రమాల్లో జెండాల ఏర్పాట్ల నుంచి పార్టీ నిర్వహించిన

అనేక కార్యక్రమాల వరకు కీలకంగా భాగస్వామ్యం

పార్టీ విధానాల అధ్యయనం నుంచి ప్రజా సమస్యల సేకరణ

వరకు.. ఉత్తరాంధ్రలో దూసుకెళ్లిన పాత్ర

న్యాయవాదిగా ఉత్తరాంధ్రలో జనసైనికులకు చట్టపరమైన

సహకారం అందిస్తూ సాగుతున్న ప్రయాణం

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్

గారి ప్రియ శిష్యుడిగా అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ప్రధాన

అనుచరుడిగా ప్రత్యేక గుర్తింపు

అనకాపల్లి జిల్లాలో స్థానిక సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి

తీసుకెళ్లడంలో ప్రత్యేక చొరవ

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నాతవరం జడ్పీటీసీ స్థానంపై

అమితమైన ఆసక్తి..

జనసేన పార్టీ,కూటమి నాయకత్వ నిర్ణయం ముఖ్యంగా అయ్యన్న

ఆశీస్సుల కోసం ఎదురుచూపులు చూస్తున్న జన సైనికుడు.

అనకాపల్లి జిల్లా, నాతవరం:

సామాన్య కుటుంబంలో పుట్టి, గ్రామీణ వాతావరణంలో పెరిగి, విద్యార్థి దశ నుంచే ఉద్యమాల బాట పట్టి, జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్న యువకుడు లగుడు వెంకట సత్యనారాయణ అలియాస్ అల్లూరి వెంకట్.రబ్బరు చెప్పులు వేసుకునే సామాన్యుడికి సైతం రాజకీయాల్లో ఎదిగే అవకాశం ఉండాలన్న పవన్ కల్యాణ్ ఆలోచనకు ప్రతిరూపంగా తనను తాను మలచుకోవాలనే ఆశయంతో ముందుకు సాగుతున్న వ్యక్తిగా ఆయన ప్రయాణం నిలుస్తోంది.నర్సీపట్నం పాత బస్టాండ్‌లో కూరగాయల దుకాణం నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న తల్లిదండ్రుల కుమారుడిగా మొదలైన ఆయన జీవితం.. విద్యార్థి ఉద్యమాలు, ప్రత్యేక హోదా పోరాటాలు, ఆమరణ నిరాహార దీక్షలు, అక్రమ అరెస్టులు,జనసేన పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యల సేకరణ, ఎన్నికల నిర్వహణ, న్యాయపరమైన సహకారం వరకు విస్తరించింది.

నాతవరం మండలం డి.ఎర్రవరం గ్రామ పంచాయతీ పరిధిలోని మారుమూల పల్లెటూరు యరకంపేట గ్రామానికి చెందిన లగుడు రామకృష్ణ, వరలక్ష్మి దంపతుల కుమారుడు లగుడు వెంకట సత్యనారాయణ.అందరికీ అల్లూరి వెంకట్‌గా పరిచయమైన ఆయన, సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి ప్రజా జీవితంలో తనకంటూ ఒక గుర్తింపు సంపాదించుకోవాలనే లక్ష్యంతో రాజకీయాల్లో కొనసాగుతున్నారు. చిన్ననాటి నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకున్న ఆయన, కాలక్రమంలో సామాజిక ఉద్యమాల నుంచి రాజకీయ కార్యక్రమాల వరకు తన కార్యకలాపాలను విస్తరించారు.

సామాన్య కుటుంబం నుంచి నాయకత్వ లక్షణాల వరకు..

యరకంపేట గ్రామంలో సాధారణ కుటుంబంలో జన్మించిన వెంకట్.. నర్సీపట్నం పాత బస్టాండ్‌లో కూరగాయల దుకాణం నిర్వహించే తల్లిదండ్రుల రక్షణలు దగ్గరగా చూస్తూ పెరి . గ్రామీణ జీవన పరిస్థితులు, సామాన్య ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు ఆయనపై ప్రభావం చూపాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అరో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యాభ్యాసం చేసిన ఆయన, పాఠశాల దశలోనే విద్యార్థి నాయకుడిగా వ్యవహరించారు. పాఠశాల ప్రార్థనా కార్యక్రమాల్లో ముందుండటం, తోటి విద్యార్థులను నమన్వయం చేయడం ద్వారా నాయకత్వ లక్షణాలను అలవర్చుకుంటూ ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థి నాయకుడిగా ఉత్తరాంధ్ర ఉద్యమకారుడుగా ప్రత్యేక గుర్తింపు సాధించుకున్నారు. ఉన్నత విద్యను అభ్యసించిన వెంకట్.. ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన అవకాశాలు ఉన్నప్పటికీ ప్రజా సమస్యలు, సామాజిక ఉద్యమాలు, రాజకీయాలపై ఆసక్తితో ప్రజా జీవితంలో కొనసాగాలని నిర్ణయించుకున్నట్లు ఆయనకు సంబంధించిన వివరాలు చెబుతున్నాయి. 18 ఏళ్ల నిండకు ముందే ఇండియన్ నేవీలో మెట్రిక్ రిక్రూట్‌మెంట్ ద్వారా స్టీవార్డు ఉద్యోగానికి ఎంపికైన వ్యక్తిగత ఉద్యోగ భద్రత కంటే ప్రజలతో మమేకమై పనిచేయడంపైనే ఆసక్తి చూపుతూ రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించడం ఆయన ప్రయాణంలో ప్రధాన అంశంగా కనిపిస్తోంది.

విద్యార్థి ఉద్యమాల నుంచి ప్రత్యేక హోదా పోరాటం వరకు

విద్యార్థి దశ నుంచే సామాజిక సమస్యలపై ఆసక్తి పెంచుకున్న వెంకట్ ప్రారంభ దశలో కమ్యూనిజ భావాజాలంతో మొదలైన ప్రయాణం జనసేన పార్టీలో అవిర్భావ దశ నుంచి జన సైనికుడిగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు ..విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిసరాల్లో జరిగిన విద్యార్థి ఆందోళనలు, దళిత ఉద్యమాలు, ఇతర సామాజిక కార్యక్రమాల్లో ప్రధాన నాయకుడిగా నాయకత్వం పహిస్తూ వందల సంఖ్యలో విద్యార్థులను ఏకీకృతం చేస్తూ చురుకైన పాత్ర నిర్వహించారు.విద్యార్థులు, సామాజిక కార్యకర్తలతో కలిసి వివిధ సమస్యలపై జరిగిన నిరసనల్లో భాగస్వామ్యమయ్యారు. సమస్యలపై స్పందించడం, ఎాటి పరిష్కారం కోసం ప్రజలను సమీకరించడం వంటి అంశాలపై ఈ ఉద్యమాల అయనకు అనుభవాన్ని అందించాయి.

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధన కోసం విశాఖ బీచ్ రోడ్డులో జరిగిన నిరసన కార్యక్రమాల్లోనూ ఆయన పాల్గొన్నారు. ప్రత్యేక హోదా కోసం నిరాహార దీక్షకు కూర్చోవడానికి సిద్ధమయ్యారు. ఉద్యమ నాయకుల సూచనల మేరకు తన నిర్ణయాన్ని మార్చుకున్నప్పటికీ, ప్రత్యేక హోదా అంశంపై జరిగిన పోరాటంలో తన వంతు పాత్ర పోషించారు. వివిధ నిరసన కార్యక్రమాల సందర్భంగా పోలీసుల అదుపులోకి వెళ్లిన సందర్భాలు కూడా ఆయన రాజకీయ ప్రయాణంలో భాగమయ్యాయని ఆయనకు సంబంధించిన వివరాలు తెలియజేస్తున్నాయి.

జనసేన ఆవిర్భావం నుంచి నిరంతర అనుబంధం..

2014లో జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి వెంకట్ ఆ పార్టీ కార్యక్రమాల పట్ల ఆసక్తి చూపుతూ వచ్చారు. పార్టీ ప్రారంభ దశలోనే కార్యక్రమాల్లో పాల్గొనడం, ప్రచారానికి సంబంధించిన సమాచారాన్ని సేకరించడం, పొటోలు, వీడియోల ద్వారా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, స్థానిక కార్యకర్తలతో సమన్వయం చేయడం వంటి పనుల్లో భాగస్వామ్యమయ్యారు. పవన్ కళ్యాణ్ నిర్వహించిన ప్రజా పోరాట యాత్రలో అన్ని దశల్లో జరిగిన రాష్ట్రస్థాయిగా జరిగిన అనేక కార్యక్రమంలో కీలక సభ్యుడిగా భాగస్వామయ్యారు.నర్సీపట్నం ప్రాంతంలో జనసేన జెండాను తొలినాళ్లలోనే ఎట్టుకుని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్న క్రియాశీల కార్యకర్తల్లో అల్లూరి వెంకట్ ఒకరిగా గుర్తింపు పొందారు. పార్టీ పట్ల ఆసక్తితో ప్రారంభమైన ఆయన అనుబంధం.. కాలక్రమంలో ఉద్యమాలు, బహిరంగ సభలు, యాత్రలు, ప్రచార కార్యక్రమాలు, ప్రజా సమస్యల సేకరణ వంటి అనేక అంశాలకు విస్తరించింది.

2017లో ఉద్దానం సమస్యపై పవన్ కల్యాణ్ చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించిన స్థానిక సమస్యయంలో సహకరించడంతో పాటు, విద్యార్థుల బస్‌పాస్ సమస్యపై అనకాపల్లిలో జరిగిన నిరసనలోనూ ఆయన పాల్గొన్నారు. పార్టీ కార్యకలాపాలను కేవలం రాజకీయ కార్యక్రమాలకే పరిమితం చేయకుండా, ప్రజా సమస్యలతో అనుసంధానించే ప్రయత్నం చేశారు.

ప్రజా పోరాట యాత్రలో ప్రచార ఏర్పాట్లు.. స్థానిక కార్యకర్తలతో సమన్వయం

2018లో పవన్ కల్యాణ్ చేపట్టిన ప్రజా పోరాట యాత్ర సందర్భంగా ప్రచార ఏర్పాట్లు, స్థానిక కార్యకర్తల సమన్వయం, ప్రజా సమావేశాలకు సంబంధించిన పనుల్లో వెంకట్ సహకరించారు. యాత్ర జరిగే ప్రాంతాల్లో కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లలో తన వంతు పాత్ర పోషించారు. పార్టీ నిర్వహించిన పెద్ద బహిరంగ సభలు, యాత్రలు, ఇతర కార్యక్రమాల్లోనూ పాల్గొంటూ వచ్చారు.

రాజకీయాల్లో నాయకులు వేదికలపై ప్రసంగిస్తుంటే, ఆ కార్యక్రమాలు సజావుగా సాగేందుకు తెరవెనుక పనిచేసే కార్యకర్తల పాత్ర కూడా కీలకమే. ప్రచార ఏర్పాట్లు, కార్యకర్తల సమన్వయం, స్థానిక సమాచార సేకరణ వంటి బాధ్యతల్లో పాల్గొంటూ అల్లూరి వెంకట్ తన రాజకీయ అనుభవాన్ని పెంపొందించుకున్నారు.

రాష్ట్రము లో జనసేన నిర్వహించిన కవాతులో తెరవెనుక కృషి..

జనసేన నిర్వహించిన ధవళేశ్వరం కవాతు సందర్భంగా బ్రిడ్జిపై పార్టీ జెండాలను ఏర్పాటు చేసే బాధ్యతను వెంకట్ దగ్గరుండి నిర్వహించారు. రెండు రోజుల పాటు అక్కడే ఉండి జెండాల ఏర్పాట్లు, కార్యక్రమానికి సంబంధించిన ఇతర పనుల్లో పాల్గొన్నారు. పార్టీ నిర్వహించే భారీ కార్యక్రమాల వెనుక ఉండే శ్రమ, సమన్వయం, బాధ్యతలను దగ్గరగా అనుభవించిన ఘట్టంగా ఈ కార్యక్రమం ఆయన రాజకీయ ప్రయాణంలో ప్రత్యేక స్థానం సంపాదించింది.

నర్సీపట్నం నియోజకవర్గంలోని గ్రామాలకు గాజు గ్లాస్ ఎన్నికల గుర్తును పరిచయం చేయడంలోనూ తన వంతు కృషి చేశారు. పార్టీ యాత్రలు, బహిరంగ సభలు, ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటూ గ్రామస్థాయిలో జనసేనకు పరిచయాన్ని పెంపొందించేందుకు ప్రయత్నించారు. పార్టీ కార్యక్రమాల పట్ల నిరంతర ఆసక్తి చూపుతూ, అవసరమైన చోట తనకు అప్పగించిన పనుల్లో భాగస్వామ్యం కావడమే తన రాజకీయ ప్రస్థానంలో ముఖ్యమని అయనరు సంబంధించిన వివరాలు సూచిస్తున్నాయి.

పార్టీ విధానాల అధ్యయనం నుంచి ఉత్తరాంధ్ర రాజకీయాల వరకు..

జనసేన పార్టీ ప్రెసిడెంట్ లీడర్‌షిప్ ప్రోగ్రామ్ లో భాగస్వామ్యమై, ఉత్తరాంధ్రలోని 34 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన రాజకీయ పరిస్థితులు, స్థానిక సమస్యలు, ప్రజాభిప్రాయాలు, నియోజకవర్గాల ప్రత్యేకతలపై సమాచార సేకరణ, నివేదికల రూపకల్పనలో వెంకట్ పనిచేశారు.రాజకీయాల్లో కేవలం కార్యక్రమాల్లో పాల్గొనడమే కాకుండా, ఆయా ప్రాంతాల్లోని సమస్యలు, ప్రజల అవసరాలు, స్థానిక రాజకీయ పరిస్థితులపై అవగాహన పెంపొందించుకోవడం కూడా ముఖ్యమని భావిస్తూ అయన ఈ పనుల్లో భాగస్వామ్యమయ్యారు. గ్రామస్థాయి సమస్యలను గుర్తించడం, ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడం, వాటిని సంబంధిత నాయకత్వానికి చేరవేయడం వంటి అంశాలపై అనుభవాన్ని సంపాదించుకున్నారు.జనవాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యల వివరాల సేకరణకు సహకరించారు. కౌలు రైతు భరోసా యాత్రలో బాధిత రైతు కుటుంబాల వివరాలను సేకరించడం, సంబంధిత సమాచారాన్ని పరిశీలించడం వంటి పనుల్లోనూ పాల్గొన్నారు. ప్రజల ఇబ్బందులను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటిని పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడంపై దృష్టి సారించారు.

న్యాయవాదిగా ప్రజా సంఘాల ప్రతినిధిగా జనసైనికులకు చట్టపరమైన సహకారం..

న్యాయశాస్త్రంలో విద్యాభ్యాసం చేసిన వెంకట్.. జనసైనికులకు చట్టపరమైన అంశాల్లో తనకు తెలిసిన మేరకు సహకారం అందిస్తున్నారు. ఫిర్యాదుల రూపకల్పన, చట్టపరమైన ప్రక్రియలపై అవగాహన, ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం వంటి అంశాల్లో మార్గనిర్దేశం చేస్తున్నారు. న్యాయవాదిగా, విశాఖపట్నం బార్ అసోసియేషన్ సభ్యుడిగా ఆయన వ్యవహరిస్తున్నారు.జిల్లాలోని జన సైనికులకు అవసరమైనప్పుడు అందుబాటులో ఉండటం, న్యాయపరమైన సమస్యలపై సహాయం చేయడం ద్వారా జనసైనికులతో తన అనుబంధాన్ని కొనసాగిస్తున్నారు.రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనే కార్యకర్తలకు చట్టాలపై అవగాహన ఉండటం, సమస్యలు ఎదురైనప్పుడు సరైన న్యాయపరమైన మార్గాలను తెలుసుకోవడం అవసరమనే భావనతో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

2019లో నర్సీపట్నం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో నిలవాలని ఆసక్తి..

2019 ఎన్నికల సమయంలో నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నియోజవర్గంలో బలమైన సామాజిక వర్గమైన వెలమ జనసేన అభ్యర్థిగా పోటీ

చేయడానికి పార్టీ వరంగా అవకాశం లభించిన పోటీకి అవసరమైన కనీన వయస్సు అర్హతకు సుమారు మూడు నెలలు తక్కువగా ఉండటంతో ఆ అవకాశం చేజేతుల కోల్పోయారు.అనంతరం పార్టీ ఇతర ప్రాంతాల్లో నిర్వహించిన ప్రచార, ఎన్నికల నిర్వహణ కార్యక్రమాల్లో పాల్గొంటూ తన రాజకీయ ప్రయాణాన్ని కొనసాగించారు. అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం లభించకపోయినా, పార్టీ కార్యకలాపాలకు దూరం కాకుండా తనకు సాధ్యమైన విధంగా సహకరించడంపై దృష్టి పెట్టారు.ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎప్పటికైనా పోటీ చేయాలనే ఆసక్తిని కూడా గతంలో పలుమార్లు స్థానిక నాయకత్వం జనసేన పార్టీ అధిష్ఠానానికి దృష్టికి తీసుకెళ్లారు.ప్రజా సమస్యలపై తనకున్న అవగాహనను ప్రజా ప్రాతినిధ్యం ద్వారా మరింత విస్తరించాలనే ఆలోచనతో అడుగులు వేస్తున్న తరుణంలో నేదు కూటమి ప్రభుత్వంలో స్థానికంగా ఉన్న అవకాశాన్ని వినియోగించుకోవాలని తీవ్రంగా కృషి చేస్తున్నారు.

2024 ఎన్నికల్లో జిల్లాలో ఉన్న మూడు జనసేన ఎమ్మెల్యేల ప్రచారంలో చురుకుగా పాల్గొంటూ అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ప్రధాన అనుచరుడిగా ప్రత్యేక గుర్తింపు

2024 ఎన్నికల సమయంలో అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో కూటమి అభ్యర్థుల విజయానికి వెంకట్ తన వంతు సహకారం అందించారు. స్థానిక సమస్యలు, ప్రజల అభిప్రాయాలు, నియోజకవర్గ పరిస్థితులపై సమాచారాన్ని అందిస్తూ ప్రచార కార్యక్రమాల్లో భాగస్వామ్యమయ్యారు. జనసేన పార్టీ పోటీ చేసిన అనకాపల్లి పెందుర్తి ఎలమంచిలి నియోజకవర్గాలలో పోటీ చేసిన జనసేన అభ్యర్థుల విజయానికి తనవంతుగా గతంలో ఉన్నటువంటి జన సైనికులు సహకారంతో సోషల్ మీడియా ద్వారా మరియు వెలమ సామాజిక వర్గ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాల్లో పాల్గొన్నారు. జనసేన ఎంపీ అభ్యర్థిగా కొణిదెల నాగబాబు గారికి అనకాపల్లి జిల్లాకు సంబంధించినటువంటి సమగ్ర నివేదికను పూర్తిస్థాయిలో ప్రతి నియోజకవర్గంలో ఉన్నటువంటి అంశాలను రిపోర్టు పరంగా అందించారు. చివరి క్షణంలో అభ్యర్థి మార్పు రావడంతో జిల్లా మీద ఉన్నటువంటి పట్టుతో ఎంపీగా పోటీ చేసిన బిజెపి అభ్యర్థి అయినటువంటి డాక్టర్ సీఎం రమేష్ గారితో కలిసి పూర్తిస్థాయిలో పనిచేశారు. ఎంపీ అభ్యర్థిగా ఉత్తరాంధ్రలో అడుగుపెట్టిన నాటి నుంచి నేటి అభివృద్ధి వరకు ప్రతి అడుగులో పార్లమెంట్ సభ్యులైన సీఎం రమేష్ గారికి ప్రధాన అనుచరుడిగా ఉంటూ జనసేన పార్టీ కార్యక్రమంలో నేటి వరకు చురుగ్గా పాల్గొంటున్నారు.జిల్లాలో రాష్ట్రస్థాయిలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులకు స్థానిక సమస్యలను తెలియజేయడంలో పరిష్కారం కోసం నిరంతరం ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ నేటికీ జన సైనికుడిగా విశేష సేవలు అందిస్తున్నారు.ఎన్నికల సమయంలో క్షేత్రస్థాయిలో ప్రజలతో ఉన్న పరిచయాలను ఉపయోగించుకుని, నియోజకవర్గంలోని సమస్యలు, స్థానిక పరిస్థితులపై పూర్తిస్థాయి అవగాహన పెంచుకుంటూ నేడు ప్రజాక్షేత్రంలో పోటీకి సిద్ధమవుతున్నారు.ఎన్నికల తర్వాత కూడా స్థానిక సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడం, ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలపై సమాచారాన్ని అందించడం వంటి జిల్లాలో జరుగుతున్నటువంటి కూటమి ప్రభుత్వ అభివృద్ధిని మీడియా రంగం ద్వారా ప్రజలకు చేరవేయడంలో కృషి చేస్తున్నారు.

అల్లూరి యువసేనతో సేవా కార్యక్రమాలు..

రాజకీయాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ యువత భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో అల్లూరి యువసేన సభ్యులతో కలిసి వెంకట్ వివిధ కార్యక్రమాల నిర్వహణపై దృష్టి సారిస్తున్నారు. స్థానికంగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాల ద్వారా యువతను సామాజిక సేవలో భాగస్వామ్యం చేయాలనే ప్రయత్నం చేస్తున్నారు.ప్రజా జీవితంలో గుర్తింపు అనేది కేవలం రాజకీయ పదవులతోనే కాకుండా, ప్రజలతో ఉండే అనుబంధం, వారి సమస్యలపై స్పందించే తత్వం, అవసరమైన సమయంలో అందుబాటులో ఉండే స్వభావంతోనూ వస్తుందనే భావనతో నిరంతరం ప్రజాక్షేత్రంలో అందుబాటులో ఉంటారు.

నాతవరం జడ్పీటీసీ స్థానంపై ఆసక్తి.. కూటమి నాయకులు నిర్ణయంపై ఎదురుచూపులు

ప్రస్తుతం నాతవరం మండల జడ్పీటీసీ స్థానంపై అల్లూరి వెంకట్ ఆసక్తి చూపుతున్నారు. బీసీ జనరల్ రిజర్వేషన్ నేపథ్యంలో కూటమి తరపున జనసేనకు ఈ స్థానం కేటాయించి, పార్టీ అవకాశం కల్పిస్తే పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఇప్పటికే జనసేన పెద్దలకు తెలియజేశారు.అయితే అభ్యర్థిత్వంపై తుది నిర్ణయం జనసేన ఎన్డీ, కూటమి నాయకత్వం తీసుకోవాల్సి ఉంది.స్థానికంగా తనకున్న పరిచయాలు, మండల వ్యాప్తంగా ఉన్నటువంటి బంధుత్వ బలంతో ప్రత్యేకంగా ఊరు మొత్తం ఏకతాటిగా మద్దతు తెలపడం మరియు పార్టీ కోసం పనిచేసిన అనుభవం, ప్రజా సమస్యలపై తనకున్న అవగాహనను ప్రజా ప్రాతినిధ్యానికి ఉపయోగించుకోవాలనే ఆలోచనతో ఆయన ఈ స్థానంపై ఆసక్తి చూపిస్తున్నారు.కుటుంబ, వ్యక్తిగత పరిచయాలతో పాటు నాతవరం మండలంలోని వివిధ గ్రామాల్లో బంధుత్వాలు, పరిచయాలు,వివిధ వర్గాల ప్రజలతో సంబంధాలు నేపథ్యంలో ఖచ్చితంగా భారీ మెజారిటీతో గెలుపొంది అవకాశాలు ఎక్కువగా ఉండటంతో ఖచ్చితంగా నాతవరం మండల స్థానాన్ని కూటమి పెద్దలు కేటాయిస్తారని ఇప్పటికే ధీమా వ్యక్తం చేస్తున్నారు.

దశాబ్దానికి పైగా జనసేన పార్టీ కోసం పనిచేసిన జన సైనికుడికి గుర్తింపు దక్కుతుందా???

జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి వివిధ కార్యక్రమాల్లో భాగస్వామ్యమవుతూ వచ్చిన వెంకట్.. భవిష్యత్తులో పార్టీ నుంచి ఎలాంటి బాధ్యతలు పొందుతారనే అంశంపై ఆయనకు పరిచయమున్న వర్గాల్లో ఆసక్తి నెలకొంది.దీర్ఘకాలంగా పార్టీ కార్యక్రమాల్లో పనిచేసిన అల్లూరు వెంకట్ కి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి జనసేన నాయకులు జన సైనికులు మద్దతు నూటికి నూరు శాతం ఉండడంతో జనసేన జడ్పిటిసి అభ్యర్థిగా బరిలోకి దిగడం ఖాయమనే అనిపిస్తుంది. అయితే నాతవరం జడ్పీటీసీ స్థానానికి సంబంధించి జనసేనకు అవకాశం లభిస్తుందా? లభిస్తే పార్టీ ఎవరిని అభ్యర్థిగా ఎంపిక చేస్తుంది? అల్లూరి వెంకట్‌కు ప్రజా ప్రాతినిధ్య అవకాశం దక్కుతుందా? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. పార్టీ నాయకత్వం, కూటమి నిర్ణయం, స్థానిక రాజకీయ సమీకరణాల ఆధారంగానే ఈ విషయాలు తేలనున్నాయి.మరీ ముఖ్యంగా కూటమి ప్రభుత్వానికి మూల కారణం అయినటువంటి పవన్ కళ్యాణ్ గారి పార్టీకి జన సైనికులకి ప్రత్యేకంగా గుర్తింపు ఇస్తామని తెలుపిన శాసనసభాధిపతి అయ్యన్నపాత్రుడు ఆశీర్వాదం ఉంటే ఊహించని మెజారిటీ వచ్చే అవకాశం స్పష్టమవుతుంది.